జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 11 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 156 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:04 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆపరేషన్ సిందూర్‌లో చెస్ ఆడాం

శత్రువు తదుపరి కదలికలపై గ్రే జోన్

చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ద్వివేది

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న

మిగతా 2లో..

## నోటీసులు ఇచ్చాకే తొలగింపు

- ముందస్తు నోటీసు జారీచేశాం
- ఓటరు లిస్టుపై సుప్రీంకు తెలిపిన ఈసీ

ముందస్తు నోటీసు జారీ చేయకుండా బిహార్ ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఏ ఓటరు పేరును తొలగించబోమని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. చట్టం ప్రకారం, ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చని వ్యక్తుల పేర్ల ప్రత్యేక జాబితాను

మిగతా 2లో..



## ఆపరేషన్ సిందూర్ కు దేశీయ సాంకేతికత

- భారత్ విజయం వెనుక అదే రహస్యం
- కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయి
- మేక్ ఇన్ ఇండియా కూడా దోహదపడింది
- ప్రపంచంతో భారత్ పోటీ పడుతోంది
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

'ఆపరేషన్ సిందూర్' విజయం వెనుక భారతీయ సాంకేతికత, మేక్ ఇన్ ఇండియా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశీయ టెక్నాలజీ, మేక్ ఇన్ ఇండియా కొన్ని గంటల్లో పాకిస్థాన్‌ను మోకరిల్లేలా చేశాయన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా ప్రపంచం మొదటిసారిగా భారతదేశం తాలుకా కొత్త ముఖాన్ని చూసిందని, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడంలో దాని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ బెంగళూరులో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం విజయవంతమైంది. మన భూభాగానికి అవతల చాలా కిలోమీటర్లు చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదుల తండాలను నేలమట్టం చేయడానికి అవసరమైన సత్తా, ఉగ్రవాదులను కాపాడుతున్న పాకిస్థాన్‌ను కొద్ది గంటల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టడానికి అవసరమైన శక్తిసామర్థ్యాల

మిగతా 12లో..

# వరద సమస్యకు శాయశక్తులా కృషి

- ప్రజా సమస్యలపై గతంకంటే వేగంగా స్పందిస్తున్నాం
- నగరంలో ఆకస్మికంగా భారీ వర్షాలు పడుతున్నాయి
- అందరూ ఒకేసారి రోడ్లపైకి రావడంతో మరింత సమస్య
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రేవంత్ రెడ్డి





గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇతర అధికారులతో కలిసి అమీర్‌పేట్, మైత్రీవనం ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మైత్రివనం దగ్గరలోని గంగుబాయి బస్తీలో పర్యటించి బస్తీవాసులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు రేవంత్ రెడ్డి. బస్తీవాసులు తమ సమస్యలను రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు. వరద వల్ల రాత్రంతా మెలకువతోనే ఉన్నామని ఆయనకు వివరించారు.

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం..

హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విరామం లేకుండా ప్రతి రోజు కురుస్తున్న వర్షం ఆదివారం కూడా కురిసింది. శనివారం రాత్రి దంచి కొట్టిన వాన కొన్ని గంటల తర్వాత అంటే ఆదివారం మధ్యాహ్నం మరోసారి భారీగా వాన పడింది. హైదరాబాద్‌లోని ప్రధాన

మిగతా 12లో..



## నేడు పార్లమెంటు ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు

### ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మలా సీతారామన్

కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 11 సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లు గురించి చాలా చర్చ జరుగుతోంది. బిల్లుకు సంబంధించి ఏర్పడిన సెలెక్ట్ కమిటీ కొత్త ఆదాయపు పన్ను చట్టానికి సంబంధించి అనేక సిఫార్సులు చేసింది. గత శుక్రవారం (ఆగస్టు 8), ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను బిల్లు, 2025ను ఉపసంహరించుకోవాలని ప్రతిపాదించారు. సభ దాని ఉపసంహరణను ఆమోదించింది.బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ ఈ బిల్లులో అనేక మార్పులను సూచించింది. కొత్త ఆదాయపు పన్ను బిల్లుపై పార్లమెంటరీ ప్యానెల్ నివేదికను జూలై 21న లోక్‌సభలో సమర్పించారు. 31 మంది సభ్యుల ఎంపిక కమిటీ నిర్వచనాలను కఠినతరం చేయాలని, అస్పష్టతలను తొలగించాలని, కొత్త చట్టాన్ని ప్రస్తుత

మిగతా 12లో..

# 60 వేల ఎకరాలకు సాగునీరే లక్ష్యం

- గత ప్రభుత్వం కమీషన్ల కోసమే ప్రాజెక్టులు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన మంత్రులు



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని వంగవీడు గ్రామంలో రూ.630 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పశుసంవర్థక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సాగు నీటిని సమృద్ధిగా అందించేందుకు, ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో..

## చాలా రాష్ట్రాల్లో ముస్లింలు బీసీ కోటాలోనే

- మేం బీసీ-ఈ కూలాలను తీసుకురాలేదు
- బీసీలుగా గుర్తించిన జీవోలన్నీ పాతవే
- గుజరాత్‌లోనూ ముస్లింలు బీసీ కోటాలోనే
- బీసీ జాబితాలో 14 ముస్లిం ఉప కులాలు
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పారు. తాము ఈ కూలాలను తీసుకురాలేదని, గతంలో ఉన్నవేనని చెప్పారు.

# దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- సామాన్య కార్యకర్తగా బీజేపీలో పనిచేస్తా
- కేటీఆర్ నాకంటే పెద్దోడు కాదు
- అనుభవం లేదు.. గ్రామాల్లో తిరగనివ్వను
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విమర్శ
- బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కీలక నేత మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గానికి ప్రాతినిత్యం వహించిన

మిగతా 2లో..



## యూఎస్ వస్తువులపై 50% వరకు టాక్స్..!

### ప్రతీకార సుంకాలకు భారత్ సన్నాహాలు

భారత ఉక్కు, అల్యూమినియం సంబంధిత ఉత్పత్తులపై అమెరికా 50% వరకు భారీ దిగుమతి సుంకాన్ని విధించిన తర్వాత, భారతదేశం ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమవుతోంది. మనీ కంట్రోల్ కథనం ప్రకారం, భారత ఎగుమతిదారులు ఎదుర్కొన్న నష్టానికి సమానమైన నిష్పత్తిలో ఎంపిక చేసిన అమెరికా ఉత్పత్తులపై సుంకాలను

మిగతా 12లో..

## సృష్టి అక్రమాల కేసులో ఈడీ ఎంట్రీ

డాక్టర్ నమ్రత అండ్ గ్యాంగ్ అరాచకాలపై ఈడీ నజర్ పెట్టింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో%ా %ఈడీ రంగంలోకి దిగింది. కేసు వివరాలు ఇవ్వాలని హైదరాబాద్ పోలీసులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లేఖ రాసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో జరిగిన అక్రమాలు, అరాచకాల నిగ్గు తేల్చడంతో పాటు%ా %చేతులు మారిన, విదేశాలకు తరలిపోయిన కోట్లాది రూపాయల లావాదేవీల గుట్టు రట్టు చేయడానికి దర్యాప్తు

మిగతా 12లో..

## యుపిలో వరదలతో అతలాకుతలం

- జలమయమైన 36 జిల్లాలు
- వరదల బారిన 1,877 గ్రామాలు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వరద ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మంత్రులు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు. సహాయ

మిగతా 2లో..



# సంపాదకీయం

## నివేదికలపై పాలకుల పక్షపాత వైఖరి

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్దతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడుతున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# వరద సమస్యకు శాయశక్తులా కృషి



మొదటిపేజీ తరువాయి..

ఆయనకు వివరించారు. బుద్ధనగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను రేవంత్ రెడ్డి పరిశీలించారు. వాటిని పరిష్కారిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వరదనీరు నిలవకుండా



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ వరద సమస్య పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై గతంకంటే వేగంగా స్పందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయచర్యలు చేపడుతోందన్న పొన్నం ప్రభాకర్ ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.నగరంలో ఆకస్మికంగా భారీ వర్షాలు పడుతున్నాయని, వర్షం తగ్గగానే అందరూ ఒకేసారి రోడ్లపైకి రావడంతో సమస్య పెరుగుతోందని అన్నారు. ఆఫీసుల నుంచి అందరూ ఒకేసారి కాకుండా కొంత గ్యాప్ తీసుకుని రోడ్లమీదకు వస్తే మంచిదని సూచించారు. ప్రజలు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించుకుంటే మంచిదని పొన్నం ప్రభాకర్ అన్నారు. పదేళ్లుగా జీహెచ్ఎంసీలో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయని వివరించారు. వరదనీరు భూమిలోకి ఇంకిపోయే చర్యలు కూడా ప్రజల నుంచి పెరగాలని ఆయన కోరారు. వర్షాకాలంలో నీరంతా వృథాగా పోతోందని వేసవి వస్తే భూగర్భ జలాలు పడిపోయి ట్యాంకర్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్, జోనల్ కమిషనర్లు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.మరోవైపు భారీ వర్షాలు ఉన్నాయనే సమాచారం నేపథ్యంలో హైడ్రా సిబ్బందిని అప్రమత్తం చేసినట్లుగా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. వరద సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని రంగనాథ్ ఆదేశించారు. మ్యాన్‌హోల్స్, విద్యుత్ స్తంభాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకి రావొద్దని ఆయన సూచించారు. కాగా 7వ తరగతి చదువుతున్న బాలుడు జశ్వంత్ సీఎం రేవంత్ రెడ్డికి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించాడు. జశ్వంత్ భుజంపై చేతులు వేసి ఓ స్నేహితుడిగా కాలనీలో తిరుగుతూ కాలనీ వాసుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి బాలుడ్ని అడిగి తెలుసుకున్నారు. వరద నీరు ఇంట్లోకి రావడంతో తన పుస్తకాలు మొత్తం తడిచిపోయాయని బాలుడు సీఎం దృష్టికి తీసుకెళ్లాడు. ఆ ఏరియాలో వరద నీరు వచ్చే ప్రాంతంలో గేట్ లాంటివి ఏర్పాటు చేయడంపై ఆలోచించాలని అధికారులకు సీఎం సూచించారు. కొన్నిచోట్ల డ్రైనేజీ పైప్ లైన్ కంటే కిందకు ఇండ్లు ఉన్నాయని ఈ సమస్య త్వరగా పరిష్కరించాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. తమ కాలనీకి వచ్చి స్వయంగా వరద నీటి సమస్య, ముంపు సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీయడంపై ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి తమ కాలనీ సమస్యలు తెలిపిన బాలుడు జశ్వంత్ తన అనుభవాలు షేర్ చేసుకున్నాడు. తాను సీఎంతో మాట్లాడి తమ సమస్యలు చెప్పానంటే మొదట ఇది చూడని వాళ్లు ఎవరూ నమ్మలేదన్నాడు. అయితే సీఎం రేవంత్ రెడ్డితో తాను మాట్లాడి, సమస్యలు వివరిస్తానని అస్సలు ఊహించలేదన్నాడు. నా పేరేంటని సీఎం సార్ అడిగారు. ఏ క్లాస్ చదువుతున్నావని అడిగారు. తరువాత మా కాలనీ సమస్యలు అడిగితే.. వర్షాల సమయంలో ఇబ్బంది ఎక్కువగా ఉందని, ఇండ్లలోకి వరద నీరు వస్తుందని చెప్పినట్లు జశ్వంత్ వివరించాడు. అధికారులకు చెప్పి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, భవిష్యత్తులో ఆ కాలనీలకు వరద ముప్పు లేకుండా చూస్తామని సీఎం తనతో చెప్పారని బాలుడు పేర్కొన్నాడు. సీఎంతో మాట్లాడటం ఊహించలేదని, కొత్త అనుభవంలా ఉందన్నాడు.

# దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ



మొదటిపేజీ తరువాయి..

గువ్వల బాలరాజు.. ఇటీవల భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. నేడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గువ్వల బాలరాజుని కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజుతో పాటు ఆయన అనుచరులు నియోజకవర్గానికి చెందిన కొందరు కీలక నేతలు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇటీవలే ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత అతను ఏ పార్టీలో చేరుతారనే విషయంపై తీవ్ర చర్చ జరిగింది. గతంలో తనపై దాడి జరిగిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తనకు అండగా నిలవలేదని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో తగిన ప్రాధాన్యం లేదని అసంతృప్తితో ఆ పార్టీని వీడి తాజాగా భారతీయ జనతా పార్టీలో చేరారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటాడనే ఊహాగానాలకు తెరపడింది. తెలంగాణలో గత కొన్ని దశాబ్దాలుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా చేస్తుంటే, ప్రజల్ని వంచిస్తుంటే బీజేపీ అద్భుతంగా పోరాటం చేసిందన్నారు గువ్వల బాలరాజు . బీజేపీ వైపు నేను చూస్తుంటే కొందరు అసత్యాలు చెప్పారు. బీజేపీ కేవలం కొన్ని సామాజిక వర్గాల వారిని ప్రోత్సహిస్తుందని, అవకాశాలు ఇస్తుందని చెప్పారు. కానీ ఎంతో పరిశోధన చేసిన తరువాత తేలింది ఏంటంటే.. ఎంతో మంది కరుడుగట్టిన దేశభక్తి కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు బీజేపీ వైపు చూడటానికి కారణం ప్రధాని నరేంద్ర మోదీ . దేశంలో ప్రతి పేదవాడికి గౌరవం, సంక్షేమం కలగాలని ఎన్డీయే పాలిస్తోంది. బయటి దేశం నుంచి వచ్చిన వారిని మన దేశం, జాతి మీద రుద్దేందుకు కాంగ్రెస్ పార్టీ చూసిందన్నారు. ఎన్నో ఏళ్ల పాటు పోరాటం చేసిన తరువాత మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. అదే స్ఫూర్తితో దేశం కోసం పనిచేద్దాం. రాష్ట్ర సాధనలో కుల సంఘాలు, ప్రజా సంఘాలు పనిచేశాయి. విద్యార్థి నేతగా చేయని నేను టీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కోసం పనిచేశాను. దళితుల గురించి మాట్లాడేందుకు మాత్రమే నాకు ఛాన్స్ ఇచ్చారు. దళితుల అంశాలను ఖండించేందుకు మాత్రమే బీఆర్ఎస్ నన్ను వాడుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం, ఆయన విధివిధానాల కోసం గులాబీ పార్టీలో కొనసాగాను. అవకాశాలు ఇవ్వకపోవడం, దళితులకు సరైన ప్రాధాన్యం లేకపోవడంతో విసిగిపోయాను. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసమే బీజేపీలో చేరాను. న్యాయవాదిగా చేసిన నాకు రామచందర్ రావు గారితో అనుబంధం ఉంది. క్షేత్రస్థాయి నాయకత్వం బీజేపీలో ఉంది. దేశం కోసం పనిచేసే వారిని పార్టీలో చేర్చుకుంటున్నారు. తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన అచ్చంపేట ప్రజలు, అన్ని సంఘాలకు క్షమాపణ చెప్పాను. బీఆర్ఎస్ ఎప్పుడూ ఎన్నికల కోసం సిద్ధంగా ఉంటుంది. నేను సొంతంగా ఏమైనా చేయాలనుకుంటే, ఎవరితోనైనా చర్చిస్తే బీఆర్ఎస్ ప్లాన్ బీ సిద్ధం చేసుకుంటుంది. పార్టీ నుంచి వెళ్లిపోయేలా చేస్తుంది. పొగబెడుతుంది. అందుకే ఎవరికి చెప్పకుండా రాజీనామా చేయాల్సి వచ్చింది. బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన తరువాత అందరితో చర్చించి రెండు పార్టీలలో అవకాశాలు వచ్చినా.. బీజేపీ వైపు మొగ్గు చూపాను. అవినీతిరహిత పాలన కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నంలో నిఖార్సైన కార్యకర్తగా పనిచేస్తాను. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా, విప్‌గా పనిచేశాను. ఇప్పుడు నాకు పదవులు కొత్త కాదు. 2004లో పోటీచేస్తే మా జిల్లాకు చెందిన ఆ పెద్ద నేతకు 6 వేల ఓట్లు వచ్చాయి. తరువాత ప్లానింగ్ బోర్డులో చైర్మన్ అయ్యారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే టికెట్ కన్ఫామ్ అని చెప్పారు. లక్ష ఓట్లు తెస్తాడని కేసీఆర్ అన్నారు. కానీ 2 రోజుల్లోనే నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఇస్తే మాట మాట్లాడలేదు. పోటీ చేసి ఓడిపోయాను.

కేసీఆర్ మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేశారు. నాగర్ కర్నూల్ ఎంపీగా ఉన్న నా నియోజకవర్గానికి ఎవరూ వచ్చి ప్రచారం చేయలేదు. కానీ 3 లక్షల 80 వేల ఓట్లు సాధించాను.

అదే కేసీఆర్ పోటీ చేసిన చోట పాలమూరు, ఓయూ, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను తీసుకెళ్లి విజయం సాధించారు. నాకు అలా చేసింటే 31 ఏళ్లకే 2009లో ఎంపీగా విజయం సాధించి పార్లమెంట్ లో అడుగుపెట్టేవాడ్ని. తెలంగాణ తొలి సీఎంగా దళితుడ్ని చేస్తానని కేసీఆర్ అన్నారని టీఆర్ఎస్ ఎల్పీ భేటీలో చర్చించి కేసీఆర్ ను మా సీఎంగా ఎన్నుకున్నాం. కానీ అప్పుడు మేం మాత్రం సీఎం సీటు బిక్షం వేశామని అంటే ఎలా ఉంటుంది. పార్టీ మారతుంటే బచ్చాగాడు అని కేటీఆర్ అంటున్నారు. నాకంటే ఒక ఏడాది పెద్దవాడు అయి ఉండొచ్చు. తొలిసారి ఎమ్మెల్యేగా అతికష్టమ్మీద కేటీఆర్ వందల ఓట్ల తేడాతో నెగ్గారు. కానీ వలసకూలి బిడ్డ ఎంపీగా లక్షల ఓట్లు సాధించాడని గుర్తుంచుకోండి. నా సతీమణి ఇక్కడికి రావాల్సి ఉంది. కానీ బీఆర్ఎస్ సోషల్ మీడియా వేధింపుల వల్ల ఆమె కుంగిపోయారు' అని గువ్వల బాలరాజు అన్నారు.అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరికకు ముందే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తనకంటే పెద్దోడేమీ కాదన్నారు. ఎదిగిన సామాజిక వర్గానికి చెందినవాడు. ఆయన విదేశాల్లో చదువుకున్నాడు, ఆయనలా నేను స్పీచ్ ఇవ్వకపోవచ్చు. కానీ ప్రజల కోసం పనిచేయడంతో నాకున్న అనుభవం కేటీఆర్‌కు లేదు. ఆకలిబాధలు తెలిసివాడ్ని నేను. ఆకలికేకలు బయటకు తీయడం మొదలుపెడితే కేటీఆర్‌ను గ్రామాల్లో కూడా అడుగుపెట్టనివ్వను అని గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు మరికొందరు బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొని గువ్వల బాలరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నోటీసులు ఇచ్చాకే తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

తయారు చేయడం లేదా పంచుకోవడం అవసరం లేదని పోల్ ప్యానెల్ చెప్పింది. కారణాలను ప్రచురించాల్సిన అవసరం లేదని కూడా పేర్కొంది. బిహార్ రాష్ట్రంలో అసెంబ్లీ పోల్స్ ముందు ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%వా×=%) ఎన్నికల జాబితాకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తోంది. అయితే ఇప్పుడు తమ అఫిడవిట్‌లో %వా×=% మొదటి దశ పూర్తయిందని ఈసీ తెలిపింది. ఆగస్టు 1న ముసాయిదా ఓటర్ల జాబితాను సక్రమంగా ప్రచురించిందని పేర్కొంది. "విధానపరంగా, న్యాయసూత్రాలకు కట్టుబడి 2025 ఆగస్టు 1న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి ఏ ఓటరు పేరును తొలగించకుండా ఈ క్రింది వాటిని చేపట్టకూడదని చెబుతున్నాం. (%అ%) ప్రతిపాదిత ఓట్ల తొలగింపు, దాని కారణాలను సూచిస్తూ సంబంధిత ఓటరుకు ముందస్తు నోటీసు జారీ చేయడం, (%అఅ%) వాదనలు వినిపించడానికి, సంబంధిత పత్రాలను అందించడానికి సహేతుకమైన అవకాశాన్ని కల్పించడం (%అఅఅ%) సమర్థ అధికారం ద్వారా సహేతుకమైన మరియు మాట్లాడే ఉత్తర్వును ఆమోదించడం" అని అది పేర్కొంది.ఓటర్ జాబితా నుంచి అర్హత కలిగిన ఏ ఓటర్లను మినహాయించకుండా చూసుకోవడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పోల్ ప్యానెల్ తెలిపింది. పోల్ ప్యానెల్ తన ప్రత్యేక సమాధానంలో "చట్టం ప్రకారం ప్రతివాది (%జుజ%) ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చని వ్యక్తుల పేర్ల ప్రత్యేక జాబితాను తయారు చేయవలసిన అవసరం లేదు లేదా పంచుకోవాల్సిన అవసరం లేదు. లేదా ఏ కారణం చేతనైనా ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎవరినీ చేర్చకపోవడానికి గల కారణాలను ప్రచురించాల్సిన అవసరం లేదు" అని తెలిపింది. ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి పేరును మినహాయించడం అంటే ఓటర్ల జాబితా నుంచి ఒక వ్యక్తిని తొలగించినట్లు కాదని పోల్ ప్యానెల్ పేర్కొంది. ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించే ముందు, ఏ కారణం చేతనైనా గణన ఫారాలు అందని వ్యక్తుల బూత్-స్థాయి జాబితాను రాజకీయ పార్టీలతో పంచుకోవాలని చెప్పింది. వారిని సంప్రదించడానికి సహాయం కోరాలని %జజుూ%, ఇతరులను ఆదేశించినట్లు %జుజ% తెలిపింది.

## ఆపరేషన్ సిందూర్‌లో చెస్ ఆడాం

మొదటిపేజీ తరువాయి..

పోరాటంలో ఒక కొత్త అధ్యాయమని తెలిపారు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. నిఘా నేతృత్వంలోని జరిగిన ఆపరేషన్ అదని చెప్పారు. భారత్ చురుకైన భద్రతా వైఖరిని బలోపేతం చేయడంలో స్వదేశీ సాంకేతికత, సైనిక చర్య పాత్రను ఆపరేషన్ సిందూర్ నొక్కిచెబుతుందని అన్నారు. ఈ మేరకు ఐఐటీ మద్రాస్‌లోని 'అగ్నిశోధ్' - ఇండియన్ ఆర్మీ రీసెర్చ్ సెల్‌ను ఇటీవల ప్రారంభించిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. ఇది రక్షణ సాంకేతికతలో స్వావలంబన వైపు వేసిన ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ఆపరేషన్ సిందూర్ అంశంపై జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడారు. ఆ సమయంలో కీలక విషయాలు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌లో మేం చెస్ ఆడాం. శత్రువు తదుపరి కదలిక ఏమి ఉండబోతుందో, మేం ఏమి చేయబోతున్నామో మాకు తెలియదు. దీనిని గ్రే జోన్ అంటారు. గ్రే జోన్ అంటే మనం సంప్రదాయ కార్యకలాపాలకు వెళ్లడం లేదు. మనం చేస్తున్నది సంప్రదాయ ఆపరేషన్ కంటే తక్కువ. మనం చెస్ కదలికలు చేస్తున్నాం. శత్రువు కూడా చెస్ కదలికలు చేస్తున్నాడు. ఎక్కడో మనం వారికి చెక్‌మేట్ ఇస్తున్నాం. ఎక్కడో మన సొంతదాన్ని కోల్పోయే ప్రమాదంతో చంపడానికి వెళ్తున్నాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగినది దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 23వ తేదీన మరుసటి రోజే మేమందరం కూర్చున్నాం. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చాలు చాలు అని చెప్పడం ఇదే మొదటిసారి. ముగ్గురు చీఫ్‌లు ఏదో ఒకటి చేయాలని చాలా స్పష్టంగా ఉన్నారు. 'ఏం చేయాలో మీరే నిర్ణయించుకోండి' అనే స్వేచ్ఛ ఇచ్చారు. మొదటిసారి విశ్వాసం, రాజకీయ దిశానిర్దేశం, రాజకీయ స్పష్టత చూడడం ఇదే. అదే మా మనోధైర్యాన్ని పెంచుతుంది" అని చెప్పారు. "25వ తేదీన నార్తర్న్ కమాండ్‌ను సందర్శించాం. అక్కడ మేం తొమ్మిది లక్ష్యాలను నాశనం చేశాం. చాలా మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. ఏప్రిల్ 29న మేం మొదటిసారి ప్రధానమంత్రిని కలిశాము. ఆపరేషన్ సిందూర్ అనే చిన్న పేరు మొత్తం దేశాన్ని ఎలా కలుపుతుందో ముఖ్యం. అది మొత్తం దేశాన్ని ఉత్తేజపరిచిన విషయం. అందుకే మీరు ఎందుకు ఆగిపోయారని మొత్తం దేశం అడుగుతోంది? దానికి తగినంత సమాధానం ఇచ్చాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు.

# 60 వేల ఎకరాలకు సాగునీరే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

రైతుల కలలను నెరవేర్చే ఈ మహత్తర పథకం త్వరితగతిన ఫలితాలు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. "జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 60,000 ఎకరాల పొలాలకు సాగునీరు అందించనుంది. ఈ ప్రాజెక్టు రైతులకు జీవితాంతం మేలు చేసే విధంగా రూపుదిద్దుకుంటోంది. అందరికి శుభాకాంక్షలు. భట్టి విక్రమార్క అపర భగీరథుడిగా పనిచేస్తున్నారు. నాలుగు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచి, ప్రతిపక్ష నేతగా రాష్ట్ర ప్రజల కోసం పోరాడారు. అన్నీ అమ్ముడు పోయిన సమయంలో ఐదుగురు ఎమ్మెల్యేలతో కలిసి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నారు.""ప్రజలను



అడుగుతున్నాను %-% కేసీఆర్ హయాంలో డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చిందా? రేషన్ కార్డు, సన్న బియ్యం వచ్చాయా? ప్రజలకు ఏమీ చేయని బీఆర్ఎస్ పార్టీ మనకు అవసరమా?. కేసీఆర్ కుటుంబం కన్నుపడిన తర్వాతే %ూాదీజ% సొరంగం కూలింది. దానిని తిరిగి పునరుద్ధరిస్తాం. త్వరలోనే పూర్తి చేస్తాం. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పెండింగ్‌లో ఉన్న బ్రాహ్మణవెల్లెం, డిండి, పాలమూరు, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. మునుపటి ప్రభుత్వాలు ప్రాజెక్టుల్ని కమిషన్ల కోసమే నిర్మించాయి." "ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల సహాయం అందిస్తున్నాం. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇతర సంక్షేమ పథకాలన్నీ సజావుగా అమలు అవుతున్నాయి. ధరణి ద్వారా జరిగిన భూముల దోపిడీకి భిన్నంగా, ఇప్పుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు రెవెన్యూ మంత్రిగా రైతులు, పేదలకు ఇబ్బంది లేకుండా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి 'భూ భారతి'ని తీసుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, భట్టి విక్రమార్క సహకారంతో త్వరలో రూ.12,000 కోట్లతో %=ఒదీ% రోడ్ల నిర్మాణం ప్రారంభం కానుంది. వంగవీడు గ్రామానికి డబుల్ రోడ్ కూడా రాబోతోంది. ప్రజలు ఆలోచించాలి. బీఆర్ఎస్ లాంటి ప్రజలపై మట్టికొట్టే పార్టీలకు ఇక బై చెప్పాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇవ్వాలని" మంత్రి కోమటిరెడ్డి కోరారు.

# యుపిలో వరదలతో అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి..

సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు, మంత్రులు బాధితుల యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 36 జిల్లాల్లోని 92 తహసీళ్ళు, 1,877 గ్రామాలు ప్రస్తుతం వరదల బారిన పడ్డాయని రిలీఫ్ కమిషనర్ భాను చంద్ర గోస్వామి తెలిపారు. ఈ ప్రాంతాల్లో 6,42,913 మంది వరదల బారిన పడ్డారు, వారికి సహాయం అందించబడిందని చెప్పారు. వరద కారణంగా 84,700 పశువులను సురక్షిత ప్రదేశానికి తరలించారు. ఇప్పటివరకు, వరద కారణంగా 573 మంది ఇళ్ళు దెబ్బతిన్నాయి.వాటిలో 465 మందికి సహాయ మొత్తాన్ని అందించారు. రాష్ట్రంలో 61,852 హెక్టార్లకు పైగా ప్రాంతం వరద ప్రభావానికి గురైంది. 2,610 పడవలు, మోటారు పడవల సహాయంతో ఈ ప్రభావిత ప్రాంతాలకు సహాయ సామగ్రిని పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ ప్రాంతాలలో 67,169 ఆహార ప్యాకెట్లు, 7,99,734 భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాలలో బాధితులకు లంగర్ ద్వారా ఆహారం అందిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించబడుతున్నాయంటే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులతో పాటు పశువుల భద్రత, ఆహారాన్ని యోగి ప్రభుత్వం పూర్తిగా చూసుకుంటోంది. ఇప్పటివరకు, పశువులకు 11,640 క్వింటాళ్ల గడ్డిని పంపిణీ చేశారు. దీనితో పాటు, 5,83,758 క్లోరిన్ మాత్రలు, 2,88,860 %ూ=ూ% ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు. తద్వారా నీటి ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 475 ఆశ్రయాలు వరద బాధితులకు ఆశ్రయం ఇస్తున్నాయి. ఈ ప్రదేశాల్లో 65,437 మంది తాత్కాలికంగా నివసిస్తున్నారు. వరద బాధితులను 1,124 వైద్య బృందాలు వైద్య సహాయం అందిస్తున్నాయి. దీనితో పాటు, 1,517 వరద స్థావరాలను ఏర్పాటు చేశారు, ఇవి ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి.



# విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్లు అభివృద్ధి

### కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి

దేశంలోని రైల్వే స్టేషన్లను విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ పథకం కింద గుంటూరు జిల్లా తెనాలి రైల్వే స్టేషన్ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. తెనాలి రైల్వే స్టేషన్ (ను సందర్శించిన మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి అక్కడి అభివృద్ధి పనులను సమీక్షించారు. మొదటి దశ పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్థానికులు తెలియజేసిన సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం రేవేంద్రపాటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సమయంలో, అదే దారిలో ప్రయాణిస్తున్న మంత్రి వెంటనే స్పందించారు. గాయపడిన వ్యక్తిని ఎయిమ్స్‌లో చేర్పించడంతో పాటు, అతనికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

# దిలావర్ పూర్ 194 బూత్‌లో బిజేపి కేంద్ర పథకాల ప్రచారం



**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 10(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం లోని దిల్వార్పూర్ గ్రామ బీజేపీ194బూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం నిధులతోనే గ్రామపంచాయతీల అభివృద్ధి జరుగుతుందని ప్రచారం చేస్తూ సెంట్రల్ కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామాల్లో పథకాల అమలు చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి కృతజ్ఞతలు తెలియచేస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల నాయకులు చెక్కిళ్ళ భూమన్న గౌడ్ వాల్గొట్ సాయికిరణ్ బూత్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ కిషన్ రాజన్న నర్సయ్య రాములుతదితరులు పాల్గొని ప్రజలకు వివరించారు.

# పేద మృతుని కుటుంబానికి మిత్రబృందం 42 వేల ఆర్థిక సాయం



**ఖానాపూర్ ఆగస్టు 10(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తు రాబాద్ మండల కేంద్ర నికి చెందిన మిత్రుడు గుబ్బల శ్రీనివాస్ గత 11 రోజుల క్రితం మృతి చెందాడు అయితే పేద కుటుంబానికి చెందిన తన మిత్ర కుటుంబానికి సహాయం చేయాలన్న తలంపుతో మృతునితో చదువు కున్న మిత్రబృందం కలిసి 42 వేల నగదును ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు పిల్లల చదువులకు వీటిని ఉపయోగించుకోవాలని మిత్ర బృందం కోరారు. మృతుని ఆత్మ శాంతించాలని ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# కోవలక్ష్మి వెంటనే శ్యామ్ నాయక్‌కు క్షమాపణ చెప్పాలి

**– కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్‌టి సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్**



**ఖానాపూర్ ఆగస్టు 10(ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో ప్రభుత్వ నిర్వహించిన కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ ని అవమానించిన ఎమ్మెల్యే పై చెర్య తీసుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి తీరు గమనించినట్లయితే ఒక గిరిజన ఎమ్మెల్యే అయి ఉండి తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల లంబాడి గిరిజనుల కోసం చేస్తున్న అభివృద్ధిని చూడలేక దొరల పార్టీలో పనిచేసి దొరల లాగా ప్రవర్తించడం అలవాటయిపోయి ప్రజా ప్రభుత్వంలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రజల కోసం ప్రశ్నించినందుకు శ్యామ్ నాయక్ ని ప్రభుత్వ అధికారుల ముందు అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు వెంటనే శ్యాం నాయక్‌కి క్షమాపణచెప్పాలని చెప్పకపోతే ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పాలకులు లేక-కార్యదర్శులతో గ్రామాల్లో పడకేసిన అభివృద్ధి

**– నిధులు లేవని చేతులెత్తేస్తున్న పంచాయతీ కార్యదర్శులు**
**– వర్షాకాలంలోనూ తప్పని నీటి ఎద్దడి – వీధి లైట్లు లేక అంధకారంలో గ్రామాలు – రోడ్ల పైనే పారుతున్న మురికి నీరు**
**– దిగ్నూర్ గ్రామంలో తాగునీరు లేక అల్లాడుతున్న గ్రామస్తులు**





**బజారత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 10 :** ఆదిలాబాద్ జిల్లా మారుమూల బజార్ హత్నూర్ మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పడకేసింది. అధికారుల నిర్ల క్ష్యం, అసమర్థ వల్ల గ్రామీణ ప్రాంతాలు కనీస సౌకర్యాలు, వసతులకు ప్రజలు దూరమవు తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గత ఏడాదిన్నర కాలంగా పాలకులు లేక పోవడం వల్ల అభివృద్ధి పూర్తిగా పడకేసింది. మండలంలో అనేక గ్రామాలు సక్రమంగా వీధిలైట్లు లేక అంధ కారంలో మగ్గు తున్నాయి. స క్రమంగా డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడం వల్ల మురికి నీరురోడ్లు పైనే పారుతుంది. వర్షాకాలంలోనూ నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం స్థానిక సంస్థలకు ఎన్నిక లు నిర్వహించేందుకు వాయి దాలు వేస్తూ రావడం వల్ల గ్రా మాల్లో మరింత సమస్యలు పెరిగిపోతూనే ఉన్నాయి. అధి కారులు గ్రామ పాలన పై అంత గా దృష్టి సారించ లేక పోతు న్నారు. పంచాయతీ కార్యద ర్శులు నిధులు లేవని చేతులె త్తేస్తున్నారు. అంతోకొంత గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయి. మండ లంలోని దిగ్నూర్ గ్రామంలో త్రాగునీరు లేక ప్రజలు నేటికీ అల్లాడు తున్నారు. కనీసం విధి దీపాలు కూడా లేక అంధకారం లో మగ్గుతున్నారు. కనీసం డ్రై నేజీ వ్యవస్థ సక్రమంగా లేక పో వడం వల్ల గ్రామం లోని మురికి నీరు అంతా రోడ్డు పైనే పారుతూ వీధులన్నీ కంపు కొడుతు న్నాయి. సీజనల్ వ్యాధులు ప్ర బలే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**సమస్యలు ఎవరూ పట్టించు కోవడం లేదు :** బజార్ హత్నూర్ మండ లంలోని దిగ్నూర్ గ్రామ ప్రజలు పలు సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి వెళ్ళి న విలేఖరులతో గ్రామస్తు లు కేదార్ నాగనాథ్, అందే ప్ర కాష్, కూరెల్లి రాజు, కూరెల్లి రాజమణి తదితరులు అధికా రుల నిర్ల క్ష్యం పై పలు ఆసక్తి కర విషయాలు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య చాలా ఉందని, ఈ ఇ బ్బంది గత నాలుగు సంవత్స రాల నుండి ఎదుర్కొంటున్నా మని వాపోయారు. కూలి నాలి చేసుకొని బతికే తాము నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడు తున్నామని అన్నారు. కనీసం వీధి దీపాలు లేవని, చీకట్లో కా లం వెళ్ళ దీస్తున్నామని, తమ గ్రామంలో కనీసం బోర్ వెల్ కూడా లేదని చెప్పారు. గ్రామ పంచాయితీ సిబ్బందిని ఎన్ని సార్లు అడిగినా ఎవరు పట్టిం చుకోవడం లేదని అన్నారు. ఇక నైనా అధికారులు తమపై కనికరం చూపి తమ గ్రామంలో ఒక బోర్ వెల్ వేయించేలా కృషి చేయాలని కోరారు. కనీసం డ్రైనేజీల పూడిక కూడా తీయడంలేదని, శానిటేషన్ చే యడం లేదని, ఊరు మొత్తం చెత్తతో నిండి పోయిందని దుర్వాసన వెదజల్లుతుందని, ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా గ్రామంలో ఉన్నటు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కారం కాకుంటే తాము కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

**నిధులు లేక తల్లడిల్లుతున్నాం : పంచాయతీ కార్యదర్శి మౌనిక**

గ్రామ పంచాయతీ లో నిధులు లేక తల్ల డిల్లుతున్నామని, అ ప్పులు చేసి తాత్కాలిక సమ స్యలు పరిష్కరి స్తున్నామని దిగ్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక తెలిపారు. కనీసం షాపులలో వస్తువులు, సామాగ్రి ఉద్దెర ఇవ్వడం లేద ని, వ్యాపారులు తమను నమ్మ డం లేదని అన్నారు. గతంలో చేసిన పనుల బిల్లులు కూడా రావడం లేదని, జిల్లా కలెక్టర్‌కు కలిసి విన్నవించడం జరిగిం దని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు అందరూ కలిసి స్వంత డబ్బులు గ్రామ పంచాయతీ సమస్యల కోసం ఖర్చు చేయ వద్దని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లాలోని కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఇటీవల వినతి పత్రం కూడా సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు.

# సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించాలి

- ఇన్కమ్ టాక్స్ రద్దు చేసి, వర్క్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఒక్కటైన జాగృతి–హెచ్ఎంఎస్‌లు
- సింగరేణి పరి రక్షణ ,సమస్యలపై సంయుక్త పోరాటమని ప్రకటన







**మంచిర్యాల, 10, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మికులకు 2024–25 వార్షిక సంవత్సరం లాభాల వాటా 35 శాతం చెల్లించాలని, ఇన్కమ్ టాక్స్ రద్దు చేసి, వర్క్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాడ్ చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం కవిత ఆధ్వర్యం లోని జాగృతి, సింగరేణిలోని హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ లు ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఎచ్ఎంఎస్ సింగరేణి,జాగృతి కార్యకర్తలతో సమావేశం అయ్యారు. తెలంగాణ జాగృతి కండువాను హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ కప్పుకున్నారు . అలాగే హెచ్ఎంఎస్ యూనియన్ కండువాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కప్పుకున్నారు. హెచ్ఎంఎస్ యూనియన్, తెలంగాణ జాగృతి ఒక్కటి కావడం తో అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలు కరతాళ ధ్వనులు చేసి ఆనందాన్ని పంచుకున్నారు.సింగరేణి ఏరియాలోని ఉమ్మడి నాలుగు జిల్లాలు అయిన ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ లలోని బొగ్గు గనులు ఉన్న 11 డివిజన్ల నుంచి హెచ్ఎంఎస్ .నాయకులు, జాగృతి నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన కృతజ్ఞతలు తెలిపారు . అంతే కాదు సింగరేణి ప్రాధాన్యతను మరోసారి వెలుగులోకి తెచ్చారని చెప్పవచ్చు . హైదరాబాదులోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఎస్ఎంఎస్ సింగరేణి జాగృతి కార్యకర్తలతో సమావేశం అనంతరం కవిత మాట్లాడుతూ, సింగరేణి అనేది తెలంగాణకు కొంగు బంగారమని, నాడు కరువు కాటకాలతో ఉన్న రాష్ట్రానికి బొగ్గు బాయే అన్నం పెట్టిందని అన్నారు. మనకు ప్రకృతి ఇచ్చిన వరప్రసాదం సింగరేణి సంస్థ అని, ఒకప్పుడు పరుగు పందాలను నిర్వహించి సింగరేణిలో వేలాది ఉద్యోగాలు కల్పించి కుటుంబాలను కాపాడిన చరిత్ర సింగరేణి దని కొనియాడారు. బ్రిటిష్ కాలం నుంచే బొగ్గు తవ్వకాలు ప్రారంభమైనప్పటికీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఎదుర్కొన్న కష్టాలు ప్రతి ఒక్కరికి తెలుసని. ప్రస్తుతం సింగరేణి ప్రాంతాల్లో అన్ని జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు నివసిస్తూ, వివిధ సంస్కృతుల కలయికతో ఉంటున్నారని, ఎన్నో రకాల సంస్కృతికీ కళలకూ, నిలయమైన సింగరేణి సంస్థను కాపాడుకోబడం, రక్షించుకోవడం అవసరమని, అలాగే ఈ ప్రాంతాల్లో ఉద్యోగాలు పోకుండా కాపాడాలని అన్నారు . కారుణ్య నియామకాల ద్వారా సింగరేణి కార్మికుల పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలనే నిర్ణయం మాజీ సీఎం కేసీఆర్ తీసుకున్నారని, వారి నిర్ణయం కుటుంబాల ఆర్థిక భద్రతకు ఎంతో తోడ్పడిందని, ప్రస్తుతం 40 వేల మంది కార్మికులతో సింగరేణి ఉత్సాహంగా నడుస్తోందని ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నేటి నుంచి ,ఇప్పటి నుంచి హెచ్ఎంఎస్ యూనియన్ తో కలిసి సింగరేణి జాగృతి అన్ని డివిజన్లలో క్రమబద్ధంగా పనిచేస్తుందని, కార్మికుల సంక్షేమం ,హక్కుల కోసం, వారికి రావాల్సిన ప్రతి విషయం పై నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా కవిత హామీ ఇచ్చారు. సంవత్సరానికి కొన్ని బొగ్గు బావులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, ఇంకా 180 నూతన బొగ్గు బావుల అవకాశముందని, ఇప్పటివరకు 15 నుంచి 18 శాతం మాత్రమే ఇక్కడ బొగ్గును తీయగలిగామని, ఇంకా బొగ్గు నిక్షేపాలు చాలా ఉన్నాయని, దీని ద్వారా నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరించవచ్చన్నారు . నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేస్తు , గతంలో సింగరేణి కార్మికులకు ఇవ్వాల్సిన లాభాల వాటా తగ్గించి మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సింగరేణి లాభాలను పారదర్శకంగా ప్రకటించాలని ,ఈసారి 35 శాతం లాభాల వాటా చెల్లించాలనీ కవిత డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల పని చెమటతో తడిసిన బొగ్గు రాష్ట్రానికి, దేశానికి వెలుగులను పంచుతోందని అన్నారు . ప్రాణాలను తెగించి పనిచేసే సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, పర్క్ పై రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ చేసున్న పోరాటం చేసిన, చేస్తున్న కార్యక్రమాలు గొప్పవని , ఆయన సింగరేణి వ్యాప్తంగా ముందుండి ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని గుర్తుచేశారు. ఇకపై హెచ్ఎంఎస్‌తో జాగృతి కూటమి కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కవిత ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, యూనియన్ కార్యక్రాలు, నాయకులు, తెలంగాణా జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుదాం

**బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ**



**మంచిర్యాల, 10, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** బీసీల నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుదామని మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ అన్నారు. మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న బుధవారం లయన్స్ క్లబ్, 100 ఫీట్స్ రోడ్, మంచిర్యాలలో బీసీ రాజ్యాధికారం కోసం బీసీ, ఎస్సి, ఎస్టిలు అందరు కలిసి కట్టుగా ముందుకు రావాలని పిలుపు నిస్తూ , "బీసీ రాజ్యాధికార సభ""కు సంభందించిన పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రాష్ట్రములో బీసీల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, బీసీల నాయకత్వంలో ఎస్సి,ఎస్టి,ముస్లిం మైనారిటీ లను కలుపుకొని బహుజన రాజ్యాధికారం సాధించుకోవడం కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలన్నారు. ఈ సమాజంలో 90 శాతం మనమే యున్నామని, మన ఓటు మనమే వేసుకోవాలని, అందుకోసం మంచిర్యాల జిల్లాలో 20న జరిగే సభకు బీసీల ఆశజ్యోతి, ఎంఎల్సి తీన్మార్ మల్లన్న, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధాగాని హరిశంకర్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సంగం సూర్యారావు, వట్టే జానయ్య యాదవ్, బీసీ ఉద్యమకారుడు హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, తదితరులు పాల్గొంటారని తెలిపారు. కావున మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘం నాయకులు బీసీ ప్రజలు, మహిళలు విద్యార్థులు అధిక పాల్గొని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు యాదబోయిన రాజన్న యాదవ్, తులా మధుసూదన్, వైద్య భాస్కర్ దుర్గం రాజేశం గౌడ్, గజ్జెల్లి వెంకటయ్య, గరిగ చేరాలు, పాకాల దినకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీపీఎం ధర్నా

**– బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న తెలంగాణా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చెయ్యాలి**
**– బీసీ రిజర్వేషన్లకు మతం రంగు పూస్తున్న బిజెపికి బుద్ధి చెప్పుతాం – సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి**



**మంచిర్యాల, 10, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** బిసిలకు చెందిన పలు సంఘాలు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ధర్నా, నిరసన కార్యక్రమాలను నిర్వహించారు .సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా మంచిర్యాల కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం జిల్లా కమిటీ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలు ప్రజా సంఘాలు, నాయకులు మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా " మేమెంతో మా వాటా అంతా కావాలని" బీసీలు అనేక పోరాటాలు చేస్తూ వస్తున్నారని,తమకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులు, రిజర్వేషన్లు అమలు చెయ్యాలని డిమాండ్ చేయడం జరుగుతుంద్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్‌కు పంపించడం,కేంద్ర ప్రభుత్వాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని కోరడం జరిగిందన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వం తెలంగాణలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు కాకుండా, చట్టబద్ధత రాకుండా మోడీ మొండి వైఖరినే ఇక్కడ అవలంబిస్తున్నారని ఆరోపించారు . పైగా మతం రంగు అద్ది బీసీలకు రిజర్వేషన్లు రాకుండా చేయడం కోసం కుట్రలు చేస్తూ మాట్లాడుతున్నారన్నారు .అణగారిన అట్టడుగు వర్గాలైనవారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లోనే సమాన హక్కుల కల్పించడం జరిగిందని, వాటిని అమలు జరపడానికి బీజేపీ పార్టీ కి ,కేంద్ర ప్రభుత్వానికి,నాయకులకు వచ్చిన కడుపునొప్పి ఏమిటని అడుగుతున్నామని, మనుధర్మ శాస్త్రం ప్రకారం బీసీలు సూత్రలతో సమాన మని చెప్తున్న బిజెపికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుంద న్నారు . బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చ కుండా కాలయాపన చేయడం మానుకొని బీసీలు కోరుతున్న రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ చేస్తున్నామని, లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పుట్ట గతులు లేకుండా చేస్తూ, పాతాళ లోకంలోకి తెలంగాణ ప్రజలు బీజేపీని పాతి పెట్టడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, బీసీ మేధావుల ఫోరం నాయకులు కనుకుంట్ల మల్లన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి రాజు,ప్రేమ్ కుమార్, సింగరేణి కాంట్రాక్టు కార్మికు ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ,శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు రత్నవేని, ఇతర సామాజిక సంఘాల నాయకులు కాసిపేట రాజేశం,రామ్ చందర్, వెంకన్న, నిర్మల,పెద్ద లచ్చన్న, చందర్, రాజేందర్ ఎస్ సిఐయు నాయకులు సుధాకర్,చంద్ర శేఖర్, బైరి రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డులో అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కార్మికులను ఫిట్ చేయడం సరైంది కాదు

**– అన్యాయం చేసిన యాజమాన్యం**
**– ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**



**మంచిర్యాల, 10, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ఇటీవల నివహించిన మెడికల్ బోర్డులో అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కార్మికులను అన్ఫిట్ చేయకుండా ఫిట్ చేయడం సరైంది కాదని ,సింగరేణి యాజమాన్యం వారికి అన్యాయం చేసిందని సింగరేణిలోని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు విమర్శించారు .ఆదివారం వారు .ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, అన్ఫిట్ కాని కార్మికులకు ప్రత్యేక రీమెడికల్ నిర్వహించి అన్ ఫిట్ చేసి వారి పిల్లలకు కారుణ్యం కింద ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2024–2025లో సంస్థకు వచ్చిన లాభాల నుంచి 35 శాతం వాటాను సింగరేణి కార్మికులకు వెంటనే చెల్లించాల న్నారు.కోల్ ఇండియా లాగా సింగరేణిలో కూడా అలవెన్సులపై (ఫెర్క్స్) ఆదాయపు పన్నును యాజమాన్యమే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలన్నారు. స్ట్రక్చర్ మీటింగ్‌లలో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లపై సర్క్యులర్‌లను జారీ చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో సింగరేణి మాజీ ఉద్యోగి మృతి

**– మరో వ్యక్తికి గాయాలు ....**





**తాండూర్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) :** తాండూరు మండలం కొత్త గుడిసెలు కాలనీకి చెందిన గణపతి రాజయ్య (60)అనే సింగరేణి మాజీ ఉద్యోగి ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే కొత్త గుడిసెలు కాలనీ నుండి ఉదయం తెల్లవారుజామున వ్యాయామం కు వెళ్తుండగా అదే సమయంలో దెబ్బటి శ్రావణ్ అనే యువకుడు మోటార్ బైక్‌పై పాలు పోయడానికి బయలుదేరాడు. రాజయ్య రహదారి వెంబడి నడుచుకుంటూ కొత్తపల్లి వైపుకి వెళ్తుండగా వెనుక నుండి స్కూటర్ ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే స్థానికులు గమనించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారిద్దరిని వాహనంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు రాజయ్య తలకు కాళ్లకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్న ఆయనను కుటుంబీకులు ఆసుపత్రికి తీసుకు వెళ్లే లోపు మృతి చెందడం జరిగింది. తీవ్ర గాయాలతో ఉన్న శ్రావణ్ అనే యువకుడ్ని చికిత్స కోసం మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తాండూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు రాజయ్య సింగరేణి ఉద్యోగ విరమణ పొంది ఇంటి వద్ద ఉంటున్న నేపథ్యంలో ఈ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన మృతి పట్ల కుటుంబీకులతో పాటు స్థానికులు శోకసముద్రంలో మునిగిపోయారు. రాజయ్యకు భార్య లక్ష్మి తో పాటు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు..

# గ్రామ గ్రామాన మరో ఆదివాసి వీరుడు వెలుగొందాలి

**– ఎమ్మెల్యే పాయల శంకర్**
**– తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసి దినోత్సవం**





**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 9, (ప్రజా జ్యోతి) :** ఆదివాసి పోరాటాలను భావి తరాలకు తెలియజే యాలంటే గ్రామ గ్రామాన ఉద్యమ వీరుడు కొమరం సూర్ విగ్రహాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవా న్ని ఆదిమ గిరిజన కోలం సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ లోని టిటిడి కల్యా ణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా ఆదివాసి వీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించా రు. ప్రభుత్వాలు ఎన్నో మారుతున్నప్పటికీ ఆదివాసులకు రావలసిన ఫలాలు ఇంకా అందడం లేదన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం ఆదివాసుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇల్లు లేని పివిటిజి లకు ఇల్లు మంజూరయ్యేలా రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి కి దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఇప్పటికే 1089 మందికి ఇల్లు మంజూ రు చేశామని గుర్తు చేశారు. సంఘం అభివృద్ధికి ధనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చా రు. నాయకులు. కొడప సోనీ రావ్. మనవి గోవిందరావు డే కం రాము డేకం లక్ష్మణ్, గణ పత్ రావ్. జంగు నాయకులు తదితరులు పాల్గొన్నారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో .. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గ డుస్తున్నప్పటికీ ఆదివాసి సమ స్యలు అలాగే ఉన్నాయని అది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ అన్నారు. మానవజాతికి మూల కారణం ఆదివాసులు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భం గా ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదిలాబా ద్ లోని రెవెన్యూ గార్డెన్ లో ని ర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసి సమాజానికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మంచిర్యాల పట్టణంలో ప్రతి కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్**



**మంచిర్యాల, 10, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలో ప్రతి కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని, స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వెరవెల్లి రఘునాథ్ ,జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌ల ఆదేశా నుసారం పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం హర్ ఘర్ తిరంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక పార్టీ కార్యాల యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమీర్ శెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ విజయం గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయా లని, అలాగే జాతీయ భావాన్ని ప్రతి ఒక్కరిలో నింపే విధంగా కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ నాయకులు మూదాం మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శులు మేరడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రెడ్డి మల్ల అశోక్, శక్తి కేంద్రం, ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, పాల్గొన్నారు.

### దేవాలయ అభివృద్ధికి తాను

# అన్ని విధాలా కృషి చేస్తాం: ఎంపీ డీకే అరుణ






**దేవరకద్ర ఆగస్టు 10 ప్రజా జ్యోతి** దేవాలయ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తామని పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు. ఆదివారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మండల పరిధిలో వెంకటాయపల్లి గ్రామ శ్రీ రంగనాయక స్వామి ఆలయ ముఖద్వార ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. తదుపరి దేవరకద్రలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేయడం జరిగింది. వెంకటాయపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే గ్రామంలో కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయాలని నాయకులు గ్రామస్తులు ఎంపీకి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖద్వార ధర్మకర్త శ్రీ కందూరు రోజా రఘుపతి సాగర్ , ప్రభు సాగర్, నరసింహ సాగర్, దేవరకద్ర మండల అధ్యక్షులు కృష్ణంరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి , ఓబీసీ కార్యవర్గ సభ్యులు దేవన్నసాగర్ గారు, చత్రపతి శివాజీ విగ్రహ దాత మధు గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు, వెంకటాయపల్లి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండ సుధాకర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి




**దేవరకద్ర ఆగస్టు 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండ సుధాకర్ రెడ్డి దేవరకద్ర గ్రామానికి చేసిన సేవలు మనవలేని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ మాల గౌడ్ అన్నారు. ఆదివారము దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో దివంగత కొండ సుధాకర్ రెడ్డి సంస్మరణ దినం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ గా ఉన్నప్పుడు మార్కెట్ చైర్మన్ గా ఉన్నప్పుడు సింగిల్ విండో అధ్యక్షులుగా ఉన్నప్పుడు కొండ సుధాకర్ రెడ్డి అటు గ్రామ ప్రజలకు ఇటు రైతులకు ఎంతో సేవ చేశారని ఆయన కొనియాడారు. ఆయన మృతి చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాయపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం: ఎంపీ అరుణ

– దేవాలయంలో పూజలు చేసిన ఎంపీ




**దేవరకద్ర ఆగస్టు 10 ప్రజా జ్యోతి** వెంకటాయపల్లి గ్రామ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తానని పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు. ఆదివారము వెంకటాయపల్లి ప్రారంభించిన అనంతరం రంగనాథ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థలో నమ్మి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేనే తీసుకుంటానని గ్రామస్తులకు ఎంపీ భరోసా ఇచ్చారు. వెంకటాయపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను నిరంతరంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు బిజెపి పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి, రఘుపతి సాగర్ ఆంజనేయులు సాగర్ దేవన్నసాగర్ కృష్ణంరాజు ప్రభు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పెద్ద మారూర్ గ్రామ వ్యవసాయ అధికారి, ఆర్ నార్య నాయక్**

- రైతు బీమా దరఖాస్తుల గడువు ఈ నెల 13 వరకే
- ఇంతవరకు రైతులు రైతు బీమా చేసుకున్న రైతులకు సంబంధించిన నామినీలు చనిపోతే వారి పేరును మార్పు, చేసుకోవచ్చు
- దరఖాస్తుల గడువు ఈ నెల 12 వరకే మార్పులు చేర్పులు



**చిన్నంబావి మండల, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి సంబంధించిన 2025-2026 రైతు బీమా చివరి తేదీ 13 ఆగస్టు కానున్నదని చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామ వ్యవసాయ అధికారి.ఆర్. నార్య నాయక్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు( 05 జూన్ 2025 వరకు భూభారతిలో డిజిటల్ సంతకం. అయి ఉండాలని తెలియజేశారు ఇంతకుముందు దరఖాస్తు చేసుకొని,18-59 ఏళ్ల రైతులు ఈ నెల 13వ తేదీ వరకు తమ యొక్క వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్ద నేరుగా రైతు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు ఏ విధంగా మరణించిన ( సహజ మరణం కూడా) వారి కుటుంబానికి రూ" 5 లక్షలు పరిహారం అందుతుందని తెలిపారు ఈ పథకం రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని, 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న రైతులు. 05 జూన్ 2025 వరకు కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులతో పాటు గతంలో అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకొని రైతులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించటం జరుగుతుందని అన్నారు.

**రైతు బీమా చేసుకోవడానికి కావలసిన పత్రాలు**

1. దరఖాస్తు ఫారం 2. రైతు ఆధార్ కార్డు 3. నామిని ఆధార్ కార్డు 4. రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 05 జూన్ 2025 వ తేదీ వరకు భూభారతిలో డిజిటల్ సంతకం అయినా ఆన్లైన్ పేపర్ అలాగే ఇంతకుముందు రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా నామిని మార్చాలనుకున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

### కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో

# జరిగిన "నులి పురుగుల నిర్మూలన దినోత్సవం"

- నులి పురుగుల నివారణ దినోత్సవం రోజు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చెప్తున్న విషయాలు ఆసక్తిగా వింటున్న విద్యార్థులు.
- నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా హాస్టల్ విద్యారులను ఉద్దేశించి మాట్లాడుతున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి
- ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్తుకోసం నులి పురుగులను నివారిద్దామని



**చిన్నంబావి : మండల, ప్రజాజ్యోతి ఆగస్టు 10** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో ఆదివారం ఉదయం "జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం" జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్తుకోసం నులి పురుగులను. నివారిద్దామని. విద్యార్థులు,పిల్లల శరీరంలో నులిపురుగులు ఏర్పడటానికి ప్రధాన కారణం మట్టిలో ఆడటం,శరీర శుభ్రత పాటించకపోవడం. నులి పురుగులు శరీరంలో ఏర్పడితే,ఆకలి తగ్గడం,రక్తహీనత,కడుపులో నొప్పి,పోషకాహార లోపం,ఎదుగుదల తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఈ విషయంలో విద్యార్థులతో పాటు వాళ్ళ పేరెంట్స్ కూడా అవగాహన కలిగి ఉండటం అవసరం. ప్రభుత్వం ఫిబ్రవరి 10,ఆగష్టు10 ఈ విధంగా ప్రతి ఏటా సంవత్సరంలో రెండు సార్లు నులి పురుగుల నివారణ దినోత్సవం. నిర్వహిస్తుంది. అందుకే,ఆయా సందర్భాలలో ఆరోగ్య సిబ్బంది కేవలం ఊళ్ళలోని పిల్లలకే కాకుండా ప్రతి స్కూల్ కి,హాస్టల్ లకు వచ్చి,వీటికి స%శీ%బ%శీ%దించిన మందులు ఉచితంగా పంపిణీ చేస్తారు. ఆ విధంగా ఇచ్చే మందులను తప్పక ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండ వాడాలి. అందుకే విద్యార్థులందరు మట్టిలో ఆడకుండా,చక్కటి ఆరోగ్యకర అలవాట్లు,శరీర శుభ్రత పాటిస్తూ నులి పురుగుల బారి నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలి. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నినాదం ఎప్పటికి మరువకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు హాస్టల్ విద్యార్థులు,హాస్టల్ వర్కర్స్ నరేష్,గోవిందు పాల్గొన్నారు.

## సంగంబండ రిజర్వాయర్ 3 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** ఎగువ కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షానికి పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు 3 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి ఎగువ పెద్దవాగు నుండి 1500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో మూడు గేట్ల ద్వారా 1500 క్యూసెక్కుల వరదనీరు దిగువకు చేరుతుంది. సంగంబండ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిలువ 3.317 %టీఎం% కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో 2.58 %టీఎం% నీటి నిల్వ ఉంది. ఎగువ పెద్దవాగు నుండి వస్తున్న వరద నీటిని అధికారులు మూడు గేట్ల ద్వారా యధావిధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. దిగువ వాగు పరివాహ ప్రజలు ఎవరు కూడా వాగులోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 10:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన సడమోని రాజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. తదనంతరం పూలమాలతో నివాళులర్పించారు. అంతేకాకుండా వారి సోదరుడు,సడమోని గోపాల్ కి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో:,%వీణ% రషీద్, అన్నపు వెంకటయ్య, కృష్ణ ముదిరాజ్,గుద్దటి కిష్టాలు, పుట్ట యాదయ్య, అమీద్, రేవల్లి రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇలా ఉంటే రోగాలు రావా..

– పట్టించుకోని అధికారులు



**దేవరకద్ర ఆగస్టు 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో ఇండ్ల మధ్యలో వర్షం నీ రు మురికి కుంటల మారిపోయినది. ఇలా ఉంటే రోగాలు రావా అని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. అధికారులకు ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. పేరుకు మాత్రమే మున్సిపాలిటీ కానీ ఇలాంటి సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని ప్రజలు అంటున్నారు. రాత్రి సమయంలో పాములు విపరీతంగా తిరుగుతున్నాయని ఇంటికి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్నదని అందుకు అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కొండ సుధాకర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

కొండ ప్రశాంత్ రెడ్డి




**దేవరకద్ర ఆగస్టు 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర మాజీ సర్పంచ్ కొండ సుధాకర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మాజీ సర్పంచ్ కొండ సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి 5 సంవత్సరాలు పాటు సర్పంచ్ గా పనిచేసి దేవరకద్ర గ్రామానికి ఎనలేని సేవలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్న గువ్వల

- రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆధ్వర్యంలో చేరిక
- స్వాగతం పలికిన నల్లమల్ల బిజెపి నాయకులు
- నల్లమల్ల ప్రాంతంలో కాషాయ జెండా ఎగరవేస్తా
- బి ఆర్ ఎస్ పార్టీలో నన్ను వాడుకున్నారు
- బిజెపిలో సామాన్య కార్యకర్త మాదిరిగా పనిచేస్తా
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్




**నాగర్ కర్నూల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సమక్షంలో బిజెపి పార్టీ లో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా గువ్వలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు. రామచంద్రారావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గువ్వల రాకతో అచ్చంపేట ప్రాంతంలో బిజెపి పార్టీకి బలం చేకూరనున్నదని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోని బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాలు అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. గువ్వల రాకతో లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి బలం పూజకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ మాట్లాడుతూ నేను నా సోలభాలకు కాకుండా అచ్చంపేట ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన ప్రజల కోసం బిజెపి పార్టీలో చేరడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అదే మాదిరిగా అచ్చంపేట నియోజకవర్గంలో లోకల్ బాడీస్ ఎన్నికల్లో నాకున్న రాజకీయ చతురతతో బిజెపి నాయకులతో కలిసి, కాషాయ జెండాను ఎగురవేస్తానని గువ్వల ఆశాభావం వ్యక్తపరిచారు. కెసిఆర్ కుటుంబం వ్యక్తిగత స్వార్థం కోసం బి.ఆర్.ఎస్ పార్టీ నన్ను వాడుకుందని ఆయన ఆరోపించారు. కాగా బిజెపిలో తన జర్నీని సామాన్య కార్యకర్తగా ప్రారంభించి, గత బి ఆర్ ఎస్ పార్టీలో రెండు దశాబ్దాల పాటు పార్టీకి విధేయుడిగా కొనసాగించానని.. అదే మాదిరిగా బిజెపి పార్టీలో కూడా నిబద్ధతగా మసులుకుంటానని ఆయన వ్యాఖ్యానించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశ రక్షణ అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న నేపథ్యంలో బిజెపిలో సామాన్య కార్యకర్తగా ఉంటూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తాను అనుకోకుండా పార్టీకి రాజీనామా చేయడానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులే కారణమన్నారు. పార్టీని వీడి వెళ్తున్నానని ముందే తెలిస్తే..? బిఆర్ఎస్ ప్లాన్ బి అమలు చేసి తమ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తారని, కారణంతోనే ఎవరికి పెట్టకుండా పార్టీకి రాజీనామా చేసినట్టు ఆయన ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు తో తనకు చాలా ఏళ్లుగా పరిచయం ఉందని ఆయన వివరించారు. తాను నమ్మిన సిద్ధాంతాల కొరకు ప్రజలతో మమేకమై పోరాటాలు కొనసాగిస్తామన్నారు. నాకు పోరాటాలు కొత్త ఏమి కావని నా లక్ష్యం నల్లమల్ల ప్రాంతంలో కాషాయ జెండా ఎగర వేయడమేమన్నారు. నా ప్రస్తావనం 2007లో అచ్చంపేట గడ్డలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్నాన ని.. గతంలో కూడా ఉద్యమ స్ఫూర్తితో ఇద్దరి ముగ్గురితో కలిసి తన ప్రయాణం కొనసాగించి బి ఆర్ ఎస్ పార్టీకి పునాదులు వేయడం జరిగిందని.. అదే మాదిరిగా నల్లమల్ల ప్రాంతంలోని ప్రజలతో మమేకమై బిజెపి పార్టీకి పునాదులు వేసే వరకు ప్రయాణం ఆగదని ఆయన పేర్కొన్నారు. నాపై ఎంతమంది కుట్రలు కుతంత్రాలు పన్నిన నల్లమల్ల ప్రజలు నా వెంటే ఉంటారని విశ్వాసం తమకుందన్నారు.

**బిజెపిలో గువ్వల రాకతో బిజెపి పార్టీ బలోపేతం అవుతుంది**

అచ్చంపేట ప్రాంతంలో ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకుడిగా పరిచయమై.. బిఆర్ఎస్ పార్టీ 2014లో ఎమ్మెల్యేగా గెలిచి, 2018లో కూడా ఎమ్మెల్యేగా గెలిచి నల్లమల్ల ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఆదివారం బిజెపి పార్టీలో చేరడం ద్వారా బిజెపి పార్టీకి బలం చేకూరిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గువ్వల బాలరాజ్ దూకుడు స్వభావంతో బిజెపి పార్టీకి మంచి రోజులు వస్తాయని బిజెపి శ్రేణులు కూడా నల్లమల్ల ప్రాంతంలో అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ గువ్వల బిజెపికి గూటికి చేరడంతో అచ్చంపేట రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ,మాజీ బీసీ కమిషన్ ఆచారి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేంద్రరావు రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, దిలీప్ చారి, మండికారి బాలాజీ, మంగ్యా నాయక్, గంగిశెట్టి నాగరాజు, సోలంకి శంకర్, ముక్తాల రేణయ్య బల్మూరు జానకి రంగినేని రవీందర్, మహిళా నాయకురాలు తేజస్విని చందూలాల్, శీను నాయక్, బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సూర్య తండాలో పైపులైన్ పనులను ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్-శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆది వారము ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్య తండాలో జేసీబీ సహాయంతో పైప్ లైన్ పనులను ప్రారంభించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండాలో ఇటీవల తండా బాట కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించిన సందర్భంలోస్థానికులు సీసీ రోడ్డు, మరియు అంతర్గత రోడ్ల పై వర్షపు నీరు భారీగా నిల్వడంతో రాకపోకలకు ఇబ్బంది గా ఉంది అని, ఇండ్ల లోనికి నీరు వస్తున్నదని తమ బయటకు పోవడానికి ఇబ్బందులు ఉన్నాయని మా బాధను స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి మరియు ప్రజా ప్రతినిధులకు,ప్రభుత్వ అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని తండా ప్రజలు, స్థానిక నాయకుల కోరడంతో, వారి వినతి మేరకు ఆదివారం సొంత నిధులతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో 6 పైపులు వేయించి తండా వాసుల బాధలను తీర్చిన శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు, సూర్య తండా ఎంపీటీసీ పరిధి ఇంచార్జి సురేందర్ రాథోడ్ నాయక్, స్థానిక మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, ఫౌండేషన్ ప్రతినిధి సంకినేని ఎల్లస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం తక్షణమే రాజ్యాంగంలోని 9 షెడ్యూల్‌లో చేర్చాలి

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్....**

**నర్సంపేట, ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** బీజేపీ మనువాద విధానాల్లో భాగంగానే బీసీ రిజర్వేషన్ల చట్టంకు కేంద్రం మోకలడ్డుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ అన్నారు.బీసీ లపై ఎంత మాత్రం ప్రేమ ఉన్న తక్షణమే తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు తక్షణమే పార్లమెంటులో పెట్టి ఆమోదం తెలపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిసిల పట్ల మోడీ కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తూ దోచుకుంటున్నారని అందుకు బిజెపి పాలకులు అన్ని విధాల ప్రయత్నిస్తుందని మనవాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నదని ఈ క్రమంలో జనాభాలో 6% లేని అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్ కల్పించి 50% పైగా ఉన్న బీసీలకు కనీసం 62 శాతం రిజర్వేషన్ చట్టాన్ని తీసుకురావడానికి అనేక అడ్డంకులు కల్పిస్తూ బీసీలకు తిరని అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిపోతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం పొందలేకపోతున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనువిప్పు కలిగి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అసెంబ్లీలో తీర్మానించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కుట్టి సాకుతో ఆమోదించకుండా రాజకీయ లబ్ధి కోసం దొంగ దొంగ అన్న చందంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపించారు, బీసీలకు అన్ని రంగాల్లో జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు ఇప్పటికైనా కేంద్రం మోడీ ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి కుంటి సాకులు చెప్పకుండా తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అమలయ్యే విధంగా తక్షణమే పార్లమెంట్లో ఆమోదించాలని లేకపోతే బీసీలంతా రాజకీయంగా అతీతంగా బిజెపి మోడీ పాలనకు తగిన విధమైన గుణపాఠాన్ని చెప్పక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీదీ బాలకృష్ణ, కలకోట అనిల్, వజ్జంతి విజయ ఉదయగిరి నాగమణి , యాకలక్ష్మి ,లక్ష్మి లింగయ్య , వీరన్న, అటిపాముల వెంకన్న, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



# 19న మరిపెడకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



**మరిపెడ,ఆగస్టు10(ప్రజాజ్యోతి) :** మరిపెడ మండల కేంద్రంలో విహెచ్ పిఎస్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ టి జాతీయ నాయకులు,జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. వికలాంగులకు రూ6వేలు,ఇతర చేయూత పింఛన్దారులకు రూ4వేలు, పెన్షన్లు పెంచాలని మరియు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డోర్నకల్ నియోజకవర్గ సదస్సు మరిపెడ మున్సిపల్ కేంద్రములో ఈ నెల 19న జరుగు నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు. నియోజకవర్గ సదస్సు కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పెన్షన్లు పెంచలేదు,పెన్షన్లు పెంచాలని ఇప్పటికీ ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రభుత్వాన్ని నిలదీయడం లేదు, వికలాంగులు మరియు వృద్ధులు వితంతులు వంటరి మహిళల పక్షాన కనీసం ఇటు ప్రభుత్వానికి అటు ప్రతిపక్ష పార్టీలకు చిత్తశుద్ధి లేదని తేలిపోయిందని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ గారు పింఛన్లు పెంపే లక్ష్యంగా గత నెల నుండి రాష్ట్రంలో అన్ని జిల్లాల సదస్సులు, నియోజకవర్గ సదస్సులు నిర్వహించుకుంటూ,సెప్టెంబరు 3న కాంగ్రెస్ ప్రభుత్వం పై తాడోపేడో తేల్చుకోవడం కోసం చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన లక్షలాది మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగే నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని గ్రామ గ్రామాన పెన్షన్ దారులను చైతన్యం చేసి అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చూడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ,వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల వెంకన్న,విహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మోహన్, నాయకులు బంక సుధాకర్, సీనియర్ జిల్లా నాయకులు జనక స్వామి,హన్మకొండ రంగన్న,సీతం వెంకన్న,బాషిపొంగు రవికాంత్, గుగ్గిళ్ళ నవీన్,బాషిపొంగు సునీల్, మదరపు రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగ ప్రభుత్వం అధికారికపండుగగాగుర్తించాలి

**ప్రో మాజీ ఎంపీ సీతారాంనాయక్**

**నర్సంపేట, ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** నర్సంపేటలో తీజ్ ఉత్సాహాల్లో పాల్గొని మాట్లాడుతూ..తీజ్ పండుగ -విశిష్టత 'తీజ్' అంటే హరియాలి, పచ్చదనం, నిండుదనం, అష్టైశ్వర్యాలకు మూలం, శుభాలకు శుభసూచకం అని అర్థం, శివపార్వతుల పౌరాణిక గాథతో ఈ పండుగకు నాంది,నేపాల్ తో పాటు ఉత్తరభారతదేశంలో కొన్ని ప్రాంతాలలో నిర్వహించ బడుతున్న ఈ తీజ్ పండుగను దక్షిణ భారతదేశంలో కేవలం ఒక ప్రత్యేక గిరిజన తెగకు చెందిన లంబాడీలుగా పిలువబడుతున్న బంజారా లు ముఖ్యంగా శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు బుట్టలల్లో గోధుమను పెంచి నిమజ్జనం చేస్తారు.

**సాంస్కృతిక ప్రాధాన్యం :** తీజ్ పండుగ బంజారాల ప్రకృతి పూజా భావనకు, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. గోధుమలు ఎంత పచ్చగా పెరిగితే, సమాజం అంత సుభిక్షం ఉంటుందని విశ్వాసం. ఈ వ్రతం చేసిన యువతులు, వ్రత ప్రభావంతో పార్వతీ దేవి శివుని భర్తగా పొందినట్టు భవిష్యత్తులో సద్గుణసంపన్నుడైన భర్త లభించాలని కోరుకుంటారు. యాంత్రిక యుగంలో తాండాలు విడిచి పట్టణాల్లో స్థిరపడుతున్నా, తీజ్ పండుగను ఎక్కడున్నా జరుపుకోవడం బంజారా జాతి గర్వకారణం. పూర్వీకులను , తమకుల దైవాలను స్మరించుకోవడం, భాష-సంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. భాష, సంస్కృతి, సంప్రదాయం నశిస్తే జాతి నశించినట్టే.తెలంగాణలోని బలమైనటువంటి లంబాడి సామాజిక వర్గం, ఈ రాష్ట్ర జనాభాలో ఏడు శాతంగా ఉన్నారు, కానీ వారీ ఆధ్యాత్మిక గురువును , మీరు యోధులను, వారి ఏకైక ప్రకృతి పరమైన తీజ్ పండుగను అధికా రికంగా గుర్తించాలని అనేక సంవత్సరాలుగా లంబాడి సమాజం ప్రభుత్వా లను కోరుతున్న పట్టించుకోవడం లేదు. లంబాడీల ఓట్లతో ప్రభుత్వంలోనికి వచ్చామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాల ఆధ్యాత్మిక గురువులు, వీర యోధులు, తీజ్ పండుగను అధికారికంగా గుర్తించాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో డాక్టర్ ఉదయ్ సింగ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, అంగో త్ భద్రయ్య నాయక్ శ్యామ్ సింగ్, అమ్రూ నాయక్, వీరా సింగ్ నాయక్, సుభాష్ నాయక్, స్వామి నాయక్, ఫుల్ సింగ్ నాయక్, భద్రు నాయక్, రాములు నాయక్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర విజయవంతం చేయాలి

**జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి**

**చెన్నారావుపేట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) :** కెసిఆర్ ప్రభుత్వాలు తెలంగాణ కొరకు ఉద్యమించిన ఉద్యమకారులకు తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఉద్యమకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న హనుమకొండలోని వేయి స్తంభాల గుడి నుండి ప్రారంభమయ్యే తెలంగాణ ఆత్మగౌరవ మహా పాదయాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ రెండో దశ ఉద్యమకారులపై పెట్టిన కేసులను కొట్టివేయాలని కోరుతూ ప్రవేట్ సెక్టార్లు అందరూ ఆంధ్రావాళ్లు ఉండడంతో తెలంగాణలో నిరుద్యోగ పెరుగుతుందని అన్నారు.

ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం ప్రకటించి జార్ఖండ్ తరహాలో ప్రతి నెలకి 25000 ఉచిత బస్సు రైల్వే సౌకర్యం కల్పించాలి గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తారని ఆశిస్తూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నాం



# హామీలు విస్మరించిన ప్రభుత్వంపై సీపీఐ(ఎం) నిరసన




**హసన్‌పర్తి, ఆగస్టు-10(ప్రజాజ్యోతి) :** బీసీలకు 42% రిజర్వేషన్ హక్కు, భిక్ష కాదని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు, కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ... ప్రభుత్వం హామీలు ఇచ్చి ఇప్పుడు మౌనం పాటిస్తుంది. బీసీలపై మోసం చేస్తే గద్దె దింపుతాము అని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, సామాజిక న్యాయం మాటలకే పరిమితమైతే వీధుల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, పుల్ల అశోక్, వేలు సుమన్, నాంపల్లి మౌనిక, కార్యకర్తలు ఎం.అనిఫా, అజీమా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ

**- సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్**



**ఎల్కతుర్తి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపి ఐ) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని గోడ పత్రికను సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు వరుసలో ఉండి పోరాడిన ఘనత సిపిఐ పార్టీ దే అన్నారు, 4500 మంది ప్రాణాలను బలిదానం చేసి 3000 గ్రామాలను విముక్తి చేసి భూమిలేని నిరుపేదలకు భూములు పంచిన చరిత్ర సిపి అని అన్నారు. ఈ తేదీల్లో 20,21,22 మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం లోని గాజుల రామారంలో జరుగుచున్నవి. ఈ మహాసభలకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ సిపిఐ ఎల్కతుర్తి మండల సహాయ కార్యదర్శి మర్రి విజయ్ సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యవర్గ సభ్యులు తండ ముండయ్య,ఆరేపల్లి చంద్రమౌళి, సిపిఐ ఎల్కతుర్తి గ్రామ శాఖ కార్యదర్శి వేముల కృష్ణకర్, ఎర్ర ప్రకాష్, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**మరిపెడ, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగ వ మహాసభలను ఆగస్టు 19నుండి 22 వరకు మేడ్చల్ మల్కాజ్గిరగిరి జిల్లా షాపూర్ నగర్ కుతుహులాపూర్ మండల్ గాజులరామారం మహారాజా గార్డెన్ జరుగు సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ మరియు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ నాలుగు రోజులు జరుగు మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాల కార్యక్రమాలను నిర్ణయిస్తారు కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలను మతతత్వ పార్టీలు రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించడానికి అనుసరించివిధానాలను ఈ మహాసభల్లో చర్చిస్తారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర నాయకులు పాల్గొని ఈ నాలుగో మహాసభలో సిపిఐ పార్టీ భవిష్యత్ కార్యాచరణను నూతన రాష్ట్ర కార్యదర్శిని ఎన్నిక జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్,నాయకులు నరసయ్య,బాలు,హుస్సేన్, రవికుమార్,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి(ఆగస్టు 10) :** మండలకేంద్రానికి చెందిన బండారి కొమురయ్య ఇటీవలే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.కొమురయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఒక మంచి నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తగా తనకు అత్యంత ఆత్మీయుడిగా ఉండి గత ఎమ్మెల్యే ఎన్నికల్లో అహర్నిశలు ఎంతో కృషి చేశాడని అతని మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం**

**రాయపర్తి ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** రైతు బీమాకు అర్హులైన రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి వీరభద్రం ఒక ప్రకటనలో తెలి పారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 40 గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన 18నుండి 59లోపు వయస్సు గల రైతులు బీమా కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, నామిని ఆధార్ కార్డుల జిరాక్సు తీసుకొని రావాల్సిందిగా కోరారు.

# సూర్య తండాలో వర్షపు నీటితో మునిగిన ఇండ్లు

- పట్టించుకోని గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు అధికారులు
- పైపులైన్ పనులను ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
- ఎస్ఆర్ఆర్‌కు అభినందనలు తెలిపిన తండావాసులు

**రాయపర్తి ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని సూర్య తండా గ్రామానికి చెందిన మునావత్ విజయ,మునావత్ కీర్యా,గుగులోత్ జగ్ని,గుగులత్ శ్రీనుల ఇండ్ల చుట్టూ నీరు చేరి నీటమునిగాయి.తమ ఇండ్ల ముందు వర్షపు నీరు నిల్వ ఉండడంతో వారు బయటకు వెళ్ళలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ పంచాయితీ కార్యదర్శికి, మండల అధికారులకు చెప్పిన తమను పట్టించుకోవడం లేదన్నారు. కొంతమంది వ్యక్తులు సైడ్ కాలువను మూసి వేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారనీ దీనితో తమ ఇండ్లు వర్షానికి నీట మునిగాయని తెలిపారు.దాదాపు గత నాలుగు రోజులుగా తాము బిక్కుబిక్కుమని ఇండ్లలో ఉంటున్నామని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో తండా బాట నిర్వహించిన క్రమంలో గ్రామస్థుల సహాయంతో తమ సమస్యను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బిఆర్ఎస్ శ్రీనివాస్ రెడ్డి దృష్టి కి తీసుకు పోవడంతో వెంటనే స్పందించి ఆయన గురువారం ఫౌండేషన్ ప్రతినిధులకు తెలియ చేయడంతో జిసిబి సహాయంతో సైడ్ కాలువ తీయించి పైప్ లైన్లు పనులను చేపట్టడం జరిగిందని అన్నారు.ఇక మీదట వర్షపు నీటితో తాము ఇబ్బంది పడకుండా శాశ్వత పరిష్కారం చేసిన శ్రీనివాస్ రెడ్డికి సూర్య తండ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్ రాథోడ్, మాజీ ఎంపిటిసి మూణావతు వెంకన్న, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సంకినేని ఎల్ల స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి పార్టీకి తీరని లోటు

**మహబూబాబాద్ మాజీ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్**




**నర్సంపేట, ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, వారి కుటుంబ సభ్యులకు 5,000 వేల ఆర్థిక సహాయం చేసి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి,వారి కుటుంబానికి అండగా ఉంటామని ప్రొఫెసర్ సీతారాం నాయక్ తెలియజేసినరు. ఈ కార్యక్రమం డా బబ ఉదయ్ సింగ్, తాజా మాజీ కౌన్సిలర్ బోడ గోలియా నాయక్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాగూర్ విజయ్ సింగ్, ప్రత్యక్ష సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా దరఖాస్తులకు ఆహ్వానం

**మరిపెడ,ఆగస్టు10(ప్రజాజ్యోతి) :** భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ రోఫర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మరిపెడ మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్ సూచించారు.ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు .రైతు బీమా లో నామిని పేరు మరియు ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడా అవకాశం ఈ నెల 12 తేదీ వరకు మాత్రమే.18 నుంచి 59 సంవత్సరాల వరకు మాత్రమే అర్హులు అనగా14-08-1966 నుండి 14-08-2007 వరకు మాత్రమే.దీనికి కావలసిన ధృవ పత్రాలు...రైతు బీమా అప్లికేషన్ ఫారం,రైతు పట్టా పాస్ బుక్,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డ్,మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించండి అని అన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్ష కార్యదర్శులుగా ఎండీ ఉస్మాన్, ఆర్ భాస్కర్ రావు**



**రాయపర్తి, ఆగస్టు 10 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎండి. ఉస్మాన్ ఖాన్, కార్యదర్శిగా రావుల భాస్కరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బిల్లా విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఆకుల నరేందర్ రావు, పెదగొని ప్రేమ నీల,కోశాధికారిగా ఎండీ రహీం ఖాన్, జాయింట్ సెక్రటరీగా పబ్బోజు సోమలక్ష్మి, ఎనగందుల భాగ్యమ్మ,పబ్లిసిటీ సెక్రటరీగా అబ్బోజు రామ్మోహన చారి, సలహాదారులుగా ఉప్పు రామ్మూర్తి, కాంచనపల్లి వనజా రాణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిఏలు వెంటనే విడుదల చేయాలని కోరారు.పిఆర్సి కమిటీ వేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీపాదసోమయ్య,ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

- ప్రభుత్వ ఉద్యోగాల కోసం కాలయాపన కన్నా స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి
- చిన్న పెట్టుబడులతో భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలి
- మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి




**కోదాడ టౌన్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** యువత స్వశక్తితో ఎదగాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన లు లూలూ ఫ్యాషన్స్ స్టోర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తూ కాలయాపన చేయడం కంటే స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవడం మేలన్నారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారాన్ని ప్రారంభించి భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలన్నారు. తాము ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ట్రెండ్ కు సరిపోయే విధంగా నాణ్యమైన వస్త్రాలను విక్రయించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లూలూ ఫ్యాషన్స్ స్టోర్ యజమాని కార్తీక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మొగుళ్ల శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి పైళ్ల శేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి అభివృద్ధికి పైళ్ల శేఖర్ రెడ్డి గత పది సంవత్సరాలలో అహర్నిశలు కృషిచేసిన గొప్ప నాయకుడు ఆయన అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు పల్సం రాజు గౌడ్, కేశిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఐటి పాముల సత్యనారాయణ, ఎడవల్లి శాంతి కుమార్, మన్నెం ప్రకాష్ రెడ్డి, కల్లెం మారయ్య, పబ్బు వెంకటరమణ, పబ్బు స్వామి గౌడ్, కొండూరు వెంకటేశం, పోలేపాక సత్యనారాయణ, కోనపురి శ్రీశైలం, మల్లం నరేష్ గౌడ్, బొడిగె లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ,గ్రామ దేవతల బోనాలు



**వలిగొండ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ముత్యాలమ్మ, మరియు గ్రామదేవతల బోనాలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను పసుపు కుంకుమలు, వేప కొమ్మలతో అందంగా అలంకరించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

– బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



**కోదాడ టౌన్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** యువత తాము ఎంచుకున్న క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోడబాలు ఉన్నత పాఠశాలలో డి కోదాడ వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ దాతలు వేనేపల్లి శ్రీనివాసరావు మహేంద్ర కుమార రెవెన్యూ అధికారి జానకిరామ్ రెడ్డి అధ్యాపకులు మంద శ్రీనివాసరావు ఈదుల కృష్ణయ్య ఎక్సైజ్ అధికారి ఎండి ఖలీల్ భాయ్ పిడి విశ్వజ్ఞచారి జాతీయ వాలీబాల్ క్రీడాకారులు పంది కళ్యాణ్ పిడి వాలీబాల్ క్రీడాకాలు సతీష్ గోపి క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి
# కాకతీయ సేవా సమితి అండగా ఉంటుంది

– కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత
– నిరుపేద విద్యార్థులకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత




**కోదాడ టౌన్ ,ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతిభ కలిగి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ ధర్మపత్ని వీరేపల్లి సత్యవతి స్మారకార్థం 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామని గుర్తు చేశారు. సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, వీరేపల్లి సుబ్బారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రామారావు, గంట సత్యనారాయణ, కొత్త బ్రహ్మయ్య, వీరేపల్లి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, తమ్మినేని భ్రమరాంబ, కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత
# కల్పించకుండా వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపిని గద్దెదించాలి

– జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి



**వలిగొండ ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అమలుకు చట్టం చేయకుండా వాటికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపి పై సామాజిక వర్గాలు చైతన్యమై ఢిల్లీ గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్,మల్లు లక్ష్మి, రాష్ట్ర నాయకులు జి రాములు లతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయకుండా నిర్లక్ష్యంతో బీసీల పట్ల వ్యతిరేక భావంతో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్ బిల్లుపై తీవ్ర వ్యతిరేకంగా మాట్లాడడం బీసీల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధిని అర్థం రుజువు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నుండి గెలిచిన 8 మంది ఎంపీలు పార్లమెంట్లో నోరు మెదకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. పైగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేది లేదంటూ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని వెంటనే బీసీలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ లో జరుగుతున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లను సృష్టించి అధికారంలోకి వచ్చేందుకు రాజ్యాంగ హక్కులను బిజెపి నాయకులు ఉల్లంఘిస్తున్నారని ఇది దేశ సార్వభౌమత్వానికి వ్యతిరేకమన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లపై మనువాద భావాజాలంతో వ్యతిరేకిస్తున్న బిజెపిని గద్దె దించడమే దేశంలో ఉన్న ప్రజల తక్షణ కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్, మల్లు లక్ష్మిలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులపై గిరిజనులపై మైనార్టీలపై అణగారిన వర్గాల ప్రజలపై పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు చేస్తుందని మనువాద భావాజాలాన్ని ముందుకు తీసుకొచ్చి భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే కుట్రలు చేస్తుందని దేశంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని బిజెపి విధానాలను ప్రజలందరూ అర్థం చేసుకొని బిజెపి విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, తప్పట్ల స్కైలాబ్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,గోకారం మాజీ సర్పంచ్ సిర్పంగి శ్రీరాములు,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, నాయకులు వడ్డెబోయిన వెంకటేష్, వనం రాజు,నారి రామస్వామి, రాపోతు వెంకులు, ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భువనగిరి బ్రదర్స్
## జర్నలిస్ట్ సోదరుల జన్మదిన వేడుకలు




**భువనగిరి,ఆగస్ట్ 10(ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు,ఎంజే ఎఫ్ మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా,అధ్యక్ష కార్యదర్శి లు భువనగిరి బ్రదర్స్ ఎండి ఇస్తియాక్ అహ్మద్,ఎండీ ఇంతియాజ్ అహ్మద్ జన్మదిన వేడుకలను 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్, నాజిమా,సలావొద్దీన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్,కాంగ్రెస్ నాయకులుసయ్యద్ ఆబెద్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూల మాల వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ నిర్భయంగా నిజాన్ని వెలికి తీసి అపరాధుల యాంటి సోషల్ యాక్టివిటీస్ చేసే, వ్యక్తుల గుండెల్లో నిద్రపోతు ప్రజలకు, ప్రభుత్వానికి అండగా ఉంటూ,ఎప్పటికప్పుడు సమాచారం వార్తలు అందిస్తున్న డైనమిక్ విలేకరులు, సోదరులు ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యలతో భార్య పిల్లలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు, ఎండి వసీమ్ ఇమ్రాన్ ఖాన్ ఎండీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రిపై ప్రత్యేక పూజలు చేసిన
## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి దంపతులు



**వలిగొండ ఆగస్ట 10 (ప్రజా జ్యోతి)** వలిగొండ మండలం పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి (మత్స్యాద్రి )గుట్ట పై ఆదివారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యాద్రి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, అనంతరెడ్డి కుటుంబ సభ్యులు శరత్ పవన్ రెడ్డి, తుమ్మల కృష్ణారెడ్డి, జంగారెడ్డి, నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బుర్ర నరసింహ, దామెర అంజయ్య, కొప్పుల బాలరాజు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ



**నేరేడుచర్ల ఆగస్ట్ 10(ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల పట్టణంలోని 5వ వార్డు నర్సయ్య గూడెం లో ముత్యాలమ్మ బోనాల వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు ఎత్తుకొని గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి చీరలు, గాజులు, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. వర్షాలు బాగా కురవాలని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని వేడుకున్నారు. అనంతరం గ్రామం లోని పలువురు చెట్ల కిందకు వెళ్లి వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏజేఆర్



**వలిగొండ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన మంగమ్మ,నరసింహ కూతురు, వైష్ణవి వివాహం ఆదివారం సంగేం ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వేడుక కు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట శ్యామల సాయి పాల్గొన్నారు.

# వైభవంగా బోనాల పండుగ



**అనంతగిరి, ఆగష్టు10 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ ఉత్తమ పద్మావతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు మాజీ సర్పంచ్ కుమ్మరి గురువయ్య, ముసుకు మధుసూదన్ రెడ్డి,తంగేళ్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

– ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ ఆగస్టు 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఆదివారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఐసీయూ, ఏ ఎం సి యు, సర్జికల్ వార్డు, మెడికల్ వార్డ్, రేడియాలజీ, తదితర విభాగాలను తనిఖీ చేసి డాక్టర్లు, నర్సులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ఐసీయూ, రేడియాలజీ, తదితర విభాగాలలో ఎంత మంది పేషెంట్స్ ఉన్నారని.....? ఐ సి లో ఎన్ని బెడ్లు ఉన్నాయని..... ? అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రధాన ఆస్పత్రికి వస్తున్న వారి వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ విభాగం ద్వారా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రేడియాలజీ విభాగం దూరంగా ఉన్నందున నడవలేని పేషెంట్లకు మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా ఎక్స్ రే తీయించడం జరుగుతుందని, నడవగలిగే వారిని వీల్ చైర్ మీద రేడియాలజీ కి తీసుకెళ్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. అన్ని విభాగాలు పరిశీలించిన తర్వాత మందులు, వైద్య సేవలు, టెస్టులు, ఇతర పరీక్షల పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో అవసరమైన అన్ని వైద్య పరికరాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకించి నిరంతర వర్షాల వలన సీజనల్ వ్యాధులతో ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారని, వారందరికీ తగిన వైద్య చికిత్సలు అందించేలా డాక్టర్లు, సిబ్బంది, నర్సులు అందుబాటులో ఉండాలని, మందులు ఇతర ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో సైతం ఎలాంటి నిర్లక్ష్యం, ఇబ్బంది లేకుండా రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ వర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈశ్వర్ ,ఆర్ ఎం ఓ కిరణ్ కుమార్, టి ఎస్ ఎం ఐడిసి రాజశేఖర్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి దయతో గ్రామంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

– గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగం
– అన్నెం అంజిరెడ్డి, పెదకాపు కొప్పుల శంబిరెడ్డి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఎడ్ల బండి ప్రభల ఊరేగింపు




**కోదాడ రూరల్ ,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** గ్రామ దేవతలను ఆరాధించడం వలన గ్రామంలో ప్రజలు, పాడి పంటలుతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని రామలక్ష్మి పురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి, పెద్దకాపు కొప్పుల శంబిరెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా ప్రభలను ముస్తాబు చేసి గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని భారీ ఊరేగింపుతో గ్రామంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, పాడి పంటలపై గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు. ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. గ్రామ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభలు ముస్తాబుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభలు భారీ ప్రదర్శనతో పట్టణంలో గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి. ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపు అన్నెం వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అన్నెం వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, అన్నెం సత్యనారాయణ రెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తున్న గాండ్ల సంఘం






**నిజామాబాద్ 10(ప్రజాజ్యోతి)** ఇందూర్ నగరం: సిర్నాపల్లి గడి గాండ్ల పట్టణ సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు ఇందూర్ పట్టణ గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచెలుగా ఎదుగుతుందని అభినందించారు. సంఘాల ద్వారా సామాజిక సమైక్యత పెంపొందుతుందని, గాండ్ల సంఘం తన సేవా కార్యక్రమాల ద్వారా మంచి మార్గదర్శిగా నిలవాలని ఆశిస్తున్నామన్నారు. గాండ్ల సంఘం అభివృద్ధికి మరియు నూతన కమిటీకి నా పూర్తి మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని తన చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు నాగరాజు గారు, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి గారు, కాంగ్రెస్ నాయకులు, నరాల రత్నాకర్ గారు, రాంభూపాల్ గారు, గాండ్ల సంఘం కార్యవర్గం ఉపాధ్యక్షులు ఆసోల్ల రాజేంద్ర,మరియు గోపి, సెక్రటరీ కాసర్ల మోహన్, జాయింట్ సెక్రెటరీ సాయన్న, క్యాషియర్ హనుమండ్లు, గాండ్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి



**బిక్కనూరు ఆగస్టు 10(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని కొత్తగా పట్టా పాసు బుక్కులు పొందిన రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవచ్చుని, భిక్కనూరు ఏఈఓ వినోద్ కుమార్ తెలిపారు .జూన్ 5వ తేదీ వరకు కొత్త పాస్ బుక్కులు పొందిన వారు ఆగస్టు 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, దీని గురించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడానికి మండల కేంద్రంలోని రైతు వేదిక ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## బంజారాల సాంప్రదాయ పండుగ తీజ్

– ఎల్లారెడ్డిలో ఘనంగా తీజ్ ఉత్సవాలు – పాల్గొన్న స్థానిక, ఆల్ ఇండియా బంజర సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్









**ఎల్లారెడ్డి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** గిరిజనుల సాంస్కృతిక పండగ తీజ్ పండగ అని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట శాఖల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఆల్ ఇండియా బంజార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ హాజరయ్యారు. గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ మాట్లాడుతూ బంజారాలు భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పెళ్లి కానీ యువతులు రోజు మనం చిన్న బుడ్డిలో నానబెట్టి మొలకలు వచ్చిన నిమిత్తం తొమ్మిది రోజులు పాటు తాను కోరుకున్న కోరికను చూడాలని కులదైవానికి కృతజ్ఞతలు నిర్వహిస్తారు అన్నారు. తొమ్మిది రోజులుగా పవిత్రంగా పూజలు నిర్వహించి శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ. గిరిజనుల సాంస్కృతి వైభవానికి తీసుకొని నిలుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే గిరిజనతో కలిసి నృత్యం చేశారు. అనంతరం ముత్యాపు ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేందర్, ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట మండలాల అధ్యక్షులు రాములు నాయక్, రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్లు పద్మ శ్రీకాంత్, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, బంజారా యూత్ అధ్యక్షులు గణేష్ నాయక్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి



**సిరికొండ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలం కేంద్రంలో క్రీడలు నిర్వహించడానికి క్రీడా ప్రాంగణం లేదు. యువకులు ఆడుకోవడానికి అంగడి బజారును ఆటలకు వినియోగిస్తున్నారు అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని సిరికొండ యువత విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రానికి ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని యువకులు విజ్ఞప్తి చేస్తున్నారు. సీఎం కప్ క్రీడలు, మండల స్థాయి క్రీడా పోటీలు ఆడడానికి ఆటస్థలం లేక ప్రైవేట్ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని సిరికొండ మండల కేంద్రానికి క్రీడల ప్రాంగణం ఏర్పాటు చేసేలా కృషి చేయాలని యువకులు కోరుకుంటున్నారు. క్రీడల వల్ల యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పై ఆసక్తి పెంచుకొని శారీర మానసికంగా కృంగిపోకుండా ఇతర ఆలోచనలు రాకుండా చెడు అలవాట్లకు పోకుండా క్రీడలు దోహదం చేస్తాయి. సిరికొండ మండల కేంద్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్రీడా ప్రాంగణం కు స్థలం చూపించి బోర్డు పెట్టాలని ఆదేశించిన ఆటలు ఆడడానికి స్థలం లేక వచ్చిన క్రీడల కిట్లు కూడా సిరికొండకు ఇవ్వలేదు. యువత కొట్లాడి 2 కిట్లు తీసుకోవడం జరిగింది. ఆటలు ఆడుకోవడానికి స్థలం ఉంటే మండల హెడ్ క్వార్టర్ లో యువతను ప్రోత్సహించి క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నంత స్థానాలలో ఉండేందుకు క్రీడలు దోహదపడతాయి అని అందరికీ తెలుసు కానీ అధికారుల నిర్లక్ష్యము వల్ల యువతకు క్రీడా ప్రాంగణం లేక చెడు అలవాట్లకు దారి తీసే అవకాశం ఉంది ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని సిరికొండ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రక్షాబంధన్ పేరుతో ఆర్టీసీ అదనపు చార్జీల మోత







**భిక్కనూరు ఆగస్టు10 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ బస్సులలో గత గురువారం సాయంత్రం నుండి అదనపు చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేశారు. ఉదయం 50 రూపాయలు ఉన్న బస్సు టికెట్ సాయంత్రం 90 రూపాయలుగా వసూలు చేశారు. ఏమిటని ప్రయాణికులు కండక్టర్ ని ప్రశ్నించగా మాకు ఏమీ తెలియదని సోమవారం వరకు ఇవే చార్జీలు కొనసాగుతాయని ఏవైనా ప్రశ్నలు ఉంటే డిపో మేనేజర్ ని సంప్రదించాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగింది. మంగళవారం నుంచి చార్జీలు యధావిధిగా ఉంటాయని అని తెలిపారు. ఎటువంటి అధికారిక ప్రకటన లేకుండా ప్రజల నుండి పండగ స్పెషల్ బస్సులు అంటూ అధిక చార్జీలను వసూలు చేయడం పేద ,మధ్యతరగతి ప్రయాణికుల పైన పెనుబారమైంది. జేబీఎస్ నుండి నిజాంబాద్ రావడానికి ఒక్కరికి 450 రూపాయల చొప్పున వసూలు చేయడం జరిగింది. మామూలు సమయంలో 210 రూపాయలు ఉన్న బస్సు చార్జీ రాఖీ పౌర్ణమి సందర్భంగా డబుల్ కావడంతో ప్రయాణికులు బిత్తర చూపులు చూశారు . ఈ విషయమై ప్రయాణికుడు బిజెపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏక్ నాథ్ మాట్లాడుతూ...వేరే అన్యమత పండగల టైంలో పెరగని చార్జీలు కేవలం హిందూ మతస్తుల పండగల టైంలోనే పెరగడానికి కారణాలు చెప్పాలని అడిగాడు. దీనికన్నా ఆటోలు బెటర్ అని 54 మంది కెపాసిటీ ఉన్న ఆర్టీసీ బస్సులో 120 మంది ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారని ఫ్రీ బస్సు పేరుతో ప్రజలను మోసం చేయడమే కాకుండా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్టుగా ఉందని ఇది మత వివక్ష కాదా? అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై ప్రతి ఒక్క హిందువు జాగ్రుతమై ఆలోచించాల్సిన అంశమని ప్రజా జ్యోతి పత్రిక ద్వారా ప్రశ్నించాడు.

## రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం

– మండల వ్యవసాయ అధికారి పద్మ

**మాక్లూర్ ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి ఈనెల 13వ తేదీలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మ అన్నారు. జూన్5 వరకు పట్టాపాసు బుక్‌వచ్చినా, అంతకు ముందు బీమా చేసుకోని రైతులు చేసుకోవాలని తెలిపారు. కొత్త రైతులు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారుపాసు బుక్ జీరాక్స్ కానీ ఎమ్మార్వోతో డిజిటల్‌సంతకం అయిన డిఎస్‌పేపర్, రైతు ఆదార్‌కార్డు, నామినీ ఆదార్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 14 ఆగస్టు 1966 నుంచి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే బీమాకు అర్హులు. అదార్ కార్డులో 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎంపీ నిధులతో హుస్సేన్ నగర్ గ్రామంలో హైమస్ లైటు ఏర్పాటు





**సిరికొండ ఆగస్టు 10( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో ఎంపీ అరవిందు నిధులతో హైమాస్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు గుర్రాల సంజీవ్ రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ నిధులతో హైమాస్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంపీ అరవింద్ కు నిజామాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు దినేష్ కులచారికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గుర్రాల సంజీవరెడ్డి, మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడు గడ్డ గంగా దాస్, దయ్యాల నాగేష్ గడ్డ నాగేష్ భూమేష్ చరణ్ అజయ్ సృజన్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## లొంక రామస్వామి ఆలయంలో తాళ సప్త భజన ప్రారంభం

**సిరికొండ ఆగస్టు 10( ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో గల శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో 89వ తాళ సప్త భజన ప్రారంభించారు. తాళ సప్త భజన ఎందుకు నిర్వహిస్తారు అంటే ఈ సమయంలో పంట పొలాల కు చీడపురుగులు ఆశించకుండా పంటలు సమృద్ధిగా రావాలని ఏడు రోజులు భక్తిశ్రద్ధలతో తాళ సప్త భజన చేస్తారని ఆలయ అర్చకుడు శ్రీకాంత్ శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో తాల సప్త భజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**భిక్కనూరు ఆగస్టు10 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడీలలో ఇచ్చే ఆల్బెండజోల్ టాబ్లెట్లను నమిలి మింగడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చుని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ యమీమా సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## అర కొరా వసతులతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు



**భిక్కనూరు ఆగస్టు 10( ప్రజా జ్యోతి)** మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో గత నెలలో జులై 22 లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్(50) ఇళ్ళను ప్రకటించడం జరిగింది. అయితే ఈ ఇల్లు గత ప్రభుత్వం నిర్మించినవి కాగా ఇన్ని సంవత్సరాలు నిరుపయోగంగా ఉండడం వల్ల, ఇళ్లలో కరెంటు, నీటి వసతి లేకపోవడంతో, డ్రైనేజీ పైపులైన్లు పూర్తిగా పగిలిపోయాయి .చుట్టుపక్కల పరిసరాలు కూడా చెట్లు చెదారంతో చాలా ఇబ్బందికరంగా ఉందని ,ఇప్పుడు కురుస్తున్న వర్షాలకి డ్రైనేజీ వ్యవస్థ ఇబ్బందికరంగా ఉండడంతో దోమల వ్యాప్తి చెంది వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిర్వాసితులు భయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమను పట్టించుకోని సమస్యలను పరిష్కరించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద రిక్వెస్ట్ స్టాప్ దగ్గర బస్సులు ఆగే విధంగా చూడాలని వారు కోరారు.

## మొక్కజొన్న పంటపై అడవి పందుల దాడి

– రైతు తీవ్ర నష్టపాటు



**రాజంపేట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని బసన్నపల్లి గ్రామానికి చెందిన రైతు ఏనుగు రాజిరెడ్డి పొలంలో అడవి పందులు బీభత్సం సృష్టించాయి. రెండు ఎకరాల విస్తీర్ణంలో కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను గుంపులుగా వచ్చిన పందులు పూర్తిగా ధ్వంసం చేశాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అడవి పందుల దాడి నుంచి రక్షణ కల్పించాలని ఎన్నిసార్లు అటవీశాఖ అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని రైతులు వాపోతున్నారు. పంట నష్టంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే పంట రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పందులను తరిమికొట్టడానికి వివిధ మార్గాలు ప్రయత్నిస్తున్నప్పటికీ, శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ముందడుగు వేయాలని, నష్టపోయిన మొక్కజొన్న పంటకు నష్టపరిహారం మంజూరు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## నేడు జాతీయ నులిపురుగుల దినోత్సవం

– డాక్టర్ సురేష్



**రామారెడ్డి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు.. ఇలా పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది రెండుసార్లు జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సోమవారం ఆగస్టు 11న మాత్రలు వేస్తారు. వైద్యాధికారి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం మాప్ అప్ కార్యక్రమంలో 1నుండి 2సంవత్సరముల పిల్లలకు సగం మాత్ర,2 నుండి 3సంవత్సరముల పిల్లలకు పూర్తి మాత్ర చెంచలో పొడిచేసి నీళ్లలో కలిపి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ త్రాగించవలెను. 3 నుండి 19 సంవత్సరముల పిల్లలకు మాత్ర నమిలి చప్పరించిన తరువాత నీరు త్రాగవలెను. ఏ ఈ ఎఫ్ ఐ,మాత్ర మింగిన తర్వాత ఏ రకమైన దుష్పరిమాణాలు వచ్చినచో వెంటనే సంబంధిత ఆరోగ్య సిబ్బందికి మరియు వైద్యాధికారికి తెలియజేసి 108, ఆర్బిఎస్ కే , ఎం హెచ్టి వాహనం ద్వారా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలి. ఆల్బెండజోల్ మాత్ర ఆహారము తీసుకున్న తరువాతనే ఇవ్వవలెను. మాత్ర ఇంటిదగ్గర వేసుకునుటకు ఇవ్వకూడదు ఖాళీ కడుపుతో ఉన్నవారికి ఇవ్వకూడదు. పాఠశాలలు, కాలేజీలలో పిల్లలకు సంబంధిత ఉపాధ్యాయని ,ఉపాధ్యాయులు మాత్రలు విద్యార్థులకు దగ్గరుండి మిగించవలెను, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అంగన్వాడి టీచర్ మాత్రలు చిన్నపిల్లలకు తగువిధంగా మాత్రలు మింగించవలెను. అని వైద్యాధికారి పలు సూచనలు సూచించారు.

## కొత్త ప్రభాకర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ డిమాండ్



**మెదక్( ప్రజాజ్యోతి )** గత ఐదు రోజుల క్రితం మెదక్ లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ మరియు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు హఫీజ్ మొల్సబ్ సాబ్ అన్నారు. ఆదివారం మెదక్ నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెదక్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, రాజకీయ మర్యాదలు పక్కన పెట్టి మంత్రులపై వ్యక్తిగత స్థాయిలో చేసిన వ్యాఖ్యలు అసభ్యకరమైనవని వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## పేట సబ్ స్టేషన్‌లో మరమ్మతుల వల్ల నేడు విద్యుత్ అంతరాయం

– కొండాపూర్ ఏఈ సిద్దిరాజ్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** సదాశివపేట సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా కొండాపూర్ మండలంలో నేడు 11-08-2025 రోజున మధ్యాహ్నం 01:30 నుండి సాయంత్రం 05:30 వంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని కొండాపూర్ ఏఈ సిద్దిరాజ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఈ అంతరాయానికి మన్నించి సహకరించాలని కావున అందరూ గమనించి తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# తిరుమల రైస్ మిల్‌లో చోరి



**కొల్చారం (ప్రజాజ్యోతి)** రంగంపేట తిరుమల రైస్ మిల్లులో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి రూ. నాలుగు లక్షలు చోరీ చేశారు. కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్, బాధితుడు ముప్పిడి కృష్ణ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తిరుమల రైస్ మిల్లు తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి కార్యాలయ గది తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టారు. బీరువాలో ఉన్న రూ.4 లక్షల చోరీ చేశారు. ఉదయం మిల్లు యజమాని కృష్ణ రైస్ మిల్ తెరవడానికి వెళ్లగా గేటు తాళాలు కార్యాలయ తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టి ఉ ఒడడంతో కొల్చారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిలు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు.

## ఘనంగా రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**మనోహరాబాద్, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి)** ఘనంగా రాష్ట్ర సర్పంచుల పోరం మాజీ ఉ పాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, కళ్ళకల్ సర్పంచ్. నత్తి మల్లేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం, మెదక్ జిల్లా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు నివాసంలో ఆశీర్వాదం పొందారు. మతి మల్లేష్ పుట్టినరోజు సందర్భంగా కళ్ళకల్ బంగారమ్మ ఆలయంలో తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి పట్టు వస్త్రాల సమర్పించారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలి ఉన్నత పదవులు పొందాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. మల్కాజ్గిరి ఎంపీ విటల రాజేందర్ నివాసంలో ఎంపీ ఆశీర్వాదం పొంది కార్యకర్తలతో పాటు మిఠాయిలు తినిపించుకున్నారు. నత్తి మల్లేష్ ను ఎంపీ ఈటల రాజేందర్ ఆ భగవంతుడు మల్లేష్ ను చల్లగా చూడాలని కోరారు.

## బాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మనోహరాబాద్, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి )** శ్రీరామ స్పిన్నింగ్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల్లో గూడ కూలి చనిపోయిన బాల్ రెడ్డి, కుటుంబ సభ్యులను ఆదివారం, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్కుల మైపాల్ రెడ్డి, తో కలిసి మనోహరాబాద్ మండల కేంద్రంలో చనిపోయిన బాల్రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది మైనంపల్లి హనుమంతరావు మైపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను ఏ ఆపద వచ్చిన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, చిక్కుల మైపాల్ రెడ్డి, బాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## కార్యకర్తల కుటుంబాలను అండగా ఉంటా

– మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**నంగునూరు( ప్రజా జ్యోతి )** మండలంలోని పలువురు కార్యకర్తల కుటుంబాలను ఆదివారం రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. కోనాయిపల్లి గ్రామానికి నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలు కాగ అదేవిధంగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త నక్క లింగా ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా అదేవిధంగా పాలమాకుల గ్రామానికి చెందిన రంగు రమేష్ తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ , వారి కుటుంబాలకు అన్ని విధాలు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ,ఎడ్ల సోమిరెడ్డి , దువ్వల మల్లయ్య ,రాగుల సారయ్య, లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, రవీందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.





# నులిమేద్దాం

- నేడు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ
- నులి పురుగులతో రక్తహీనత
- అన్ని ఏర్పాట్లు పూర్తి వైద్యులు సలహాలు

**తొగుట ఆగస్టు10( ప్రజా జ్యోతి ):** కనుచూపుకు కనిపించని నులి పురుగును నిర్మిల్లిద్దాం. పిల్లలకు ఆరోగ్యం పై శ్రద్ధ వహిద్దాం. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా చలాకిగా ఉన్నప్పుడే చదువులో జీవితంలో రాణిస్తారు. తల్లిదండ్రులు ప్రత్యేక పరిరక్షణతో పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత తగ్గించి శారీరక మానసికంగా అభివృద్ధి తోడ్పాటున అందించారు. నులి పురుగు పేగులు రక్తాన్ని పిలిచి పిప్పిచేస్తూ రక్తహీనతకు కారణం అవుతుంది. అధిక శాతం అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి. జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో ఈనెల 11వ తేదీన నులి నివారణ మందులు పంపిణీకి వైద్య ఆరోగ్య శాఖ సర్వం సిద్ధం చేసుకుంది.

**ఇలా వ్యాప్తి చెందుతుంది**

కలుషిత ఆహారం ఈగలు వాలుతా దుమ్ము ధూళి పడిన పదార్థాలు తినడం వలన వ్యాప్తి చెందుతుంది. బహిరంగ ప్రదేశాల్లో కాళ్లకు చెప్పులు లేకుండా మరుగుదొడ్లకు వెళ్లడం ద్వారా వచ్చే అవకాశం ఉంది. ఆకుకూరలు కూరగాయలు పండ్లు వంట సరుకులను శు భ్రమైన నీటితో కడకపోవడం తినే ముందు తిన్న తర్వాత చేతులు శుభ్రం చేసుకోకపోవడంతో కూడా వస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచడం వల్ల నులి పురుగుల లార్వాల్ జీర్ణ కోశం లోకి ప్రవేశిస్తాయి.

**ఇవీ రకాలు**

నులి పురుగుల్లో బద్దె నట్టలు కొంకి కొరడా తేలిక పాములు దారపు నీరు గడ్డ వంటి రకరకాల నులి పురుగుల రకాలు ఉన్నాయి. ఇవి ఎక్కువ శాతం చిన్నారుల పొట్టలో స్థావరం ఏర్పరచుకుంటాయి. వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

**లక్షణాలు ఇవే**

మలం వెళ్లే మార్గంలో దురద అజీర్ణం వాంతులు విరోచనాలు పొడి దగ్గు నిరసన కాలేయం పెరగడం ఆడపిల్లల్లో తెల్లబట్ట కావడం ఎక్కువసార్లు మూత్ర విసర్జన పరువు తగ్గడం కోసం కడుపునొప్పి చదువులు ఏకగ్రత లేకపోవడం ఎదుగుదల తగ్గడం మలంలో రక్తం పడడం జ్వరం తలనొప్పి ఆకలి లేకపోవడం అంటే లక్షణాలు ఉ ంటాయి.

**నివారణ చర్యలు తీసుకోవాలి**


భోజనానికి ముందు ఆటలు మల విసర్జన తర్వాత చేతుల శుభ్రం చేసుకోవాలి. పరిశుభ్రత పాటించడంతోపాటు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలి. తీపి పదార్థాలను పిల్లలకి దూరంగా ఉంచాలి. తినే సమయంలో వేడి పదార్థాలను ఉండేలా చూసుకుంటూ మలబద్ధకం రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న **హారాలు తీసుకునేలా తల్లిదండ్రులు చూడాలి.**

**మాత్రలు ఇలా వాడుకోవాలి**

మధ్యాహ్న భోజనం చేసిన తర్వాతనే పిల్లలకు ఆల్బెండజెల్ మాత్రలు వేయాలి. అనారోగ్యంతో ఉ న్నవారు పూర్తిగా కోలుకున్న తర్వాతనే మాత్రలు వేసుకోవాలి. ఏడాది వయసు ఉన్నవారికి గర్భిణులు బాలింతలు కాలేయ వ్యాధిగ్రస్తులు ఉదర సంబంధిత కేన్సర్ ఉన్నవారికి పుట్టుకతో గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఈ మాత్రలను ఇవ్వకూడదు. ఒకరి నుంచి 2 ఏళ్లలో చిన్నారులకు సగం గోలి రెండు నుంచి మూడు ఏళ్ల పిల్లలకు ఒక టాబ్లెట్లు పోడి చేసి నీటిలో కలిపి తాగించాలని సూచించారు. మూడు నుంచి 19 సంవత్సరాల బాలురు మాత్రం గోలినే నమిలి మింగాలని చెప్తున్నారు. జిల్లాలో 1 నుంచి 19 వరకు మొత్తం 2.29.720 మంది ఉన్నారని, నులి పురుగులు నివారణ మాత్రలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా వైద్యాధికారి ధన్ రాజ్ తెలిపారు.

## ఆగస్టు 13 వ తేదీ లోపు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

– రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్



**రాయపోల్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి :**రాయపోల్ మండల పరిధిలోని కొత్త పట్టాదారు పాస్ బుక్ లు కలిగిన రైతులు ఆగస్టు 13వ తేదీ లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ రైతులకు సూచించారు. ఆదివారం మండల వ్యవసాయ అధికారి నరేష్ మాట్లాడుతూ పట్టా పాస్ బుక్ ఉన్న రైతులు 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు రైతు బీమాకు అర్హులని అన్నారు జూన్ 5వ తేదీ వరకు కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు అర్హులని ఆ రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మండలంలోని రాయపోల్ ,వడ్డేపల్లి, పెద్ద ఆరేపల్లి ,చిన్న మాసాన్ పల్లి ,రైతు వేదికల్లో 2025 సంవత్సరానికి గాను రైతు బీమా నమోదు కార్యక్రమాన్ని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు రైతు బీమాకు సంబంధించిన పత్రాలను అందించాలని ఆయన అన్నారు అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఇంతకుముందు సంవత్సరాల్లో రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఇంతకుముందు సంవత్సరాలలో రైతు బీమా నమోదు చేసుకొని ఇప్పుడు మార్పులు చేర్పులు చేసుకోదలచిన రైతులు ఆగస్టు 12 వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అని అన్నారు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల కోసం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేష్ రైతులకు సూచించారు రైతు బీమా కోసం దరఖాస్తు కు కావలసిన పత్రాలు1 దరఖాస్తు ఫారం, రైతు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ,అందజేయాలని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు

## ప్రేమ అనురాగాలకు ప్రతీక రాఖీ పండుగ

– భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**గజ్వేల్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమకు సూచకంగా సోదరి కట్టే రాఖీ పండుగ యొక్క ప్రాధాన్య విశేషం అన్నారు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు ప్రేమతో కట్టేదే రాఖీ అన్నారు. రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్లి రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేస్తారన్నారు. రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇచ్చి అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారన్నారు. శ్రీమహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షా బంధం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుందన్నారు. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఉందన్నారు.

## విద్యారంగంలో అసమానతలకు, విద్య ప్రైవేటికరణకు ప్రభుత్వ విధానాలే కారణం

– తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ



**కొండాపూర్ ప్రజా జ్యోతి** విద్యారంగంలో అసమానతలకు, విద్య ప్రైవేటికరణకు ప్రభుత్వ విధానాలే కారణం అన్నారు తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ..ఆదివారం సంగారెడ్డి పట్టణంలోనీ తెలంగాణ భవన్ లో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ విద్యార్థి సంఘాం లోగో విడుదల చేశారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ ఈ నెల 18 న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆవిర్భావ సభ సంగారెడ్డి లో నిర్వహిస్తున్నాము అన్నారు. ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడం లో , ఉపాయధ్య, అధ్యాపాక , పోస్టులు భర్తీ చేయడం లో ప్రభుత్వం విఫలమైంది అన్నారు.. విద్య ప్రైవేటికారణ వల్ల పేదలకు విద్య భారంగా మారింది అన్నారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అన్నారు. మూడు సంవత్సరాలనుండి ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు అన్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ జిల్లా అధ్యక్షుడు చింతల సాయి కుమార్, కార్యదర్శి శ్రీకాంత్, కమల్ పాషా, రవి, ప్రకాష్, సిరిపురం రాజేష్, తదితరులు పాల్గొన్నారు..

## రైతులు రైతు బీమా చేసుకోవాలి

– ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు



**కొండాపూర్ ప్రజా జ్యోతి** నేటి వరకు 18 నుండి 59 సంవత్సరాల లోపుఉండి రైతు బీమా చేసుకొని రైతులందరూ రైతుబీమా చేసుకోవాలని సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు భూమి ఉండి రైతులు మరణిస్తే ఈ బీమా పథకం 5 లక్షలు వర్తిస్తుందని అన్నారు. రైతు బీమా చేసుకొని రైతులు 05.06.2025 నాటికి రిజిస్ట్రేషన్ అయిన వారి డేటా భూభారతి పోర్టల్ నుండి వ్యవసాయ శాఖ అధికారి వద్ద ఉ ందన్నారు.ఆగస్టు 13వ తేది లోగా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో కలిసి రైతుబీమాకి దరఖాస్తు చేసుకోవలన్నారు.

**దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు**

రైతుబీమా దరఖాస్తు ఫారం,పట్టాపాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డ్ జిరాక్స్,నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ పట్టాదారు స్వయంగా మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతుబీమా కొరకు దరఖాస్తు చేసుకోగలన్నారు.

**రైతుబీమాలో తప్పుల సవరణకు అవకాశం**

రైతు బీమా లో తప్పుల సవరణకు అవకాశం ఈ నెల%ు% 12 వరకు అవకాశం ఉందన్నారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదన్నారు.

## అమెరికాలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

– మాజీ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు
– రాఖీ కట్టించుకున్న గుబ్బపు మచ్చేందర్



**కల్హే ర్ /నారాయణఖేడ్ ఆగస్టు 10: ప్రజా జ్యోతి** సోదర సోదరి భావానికి ప్రతీకగా రాఖీ పండగ నిలుస్తుందని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ అన్నారు. ఆదివారం అమెరికాలోని వివిధ ప్రాంతాలలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గుబ్బపు మచ్చేందర్ అక్కడున్న ప్రసిద్ధి చెందిన ప్రాంతాలను తిరుగుతూ... ప్రముఖ ఆర్థికవేత్తలు, బి ఆర్ ఎస్ మాజీ మంత్రి కంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు, స్థానిక ఆడపడుచులు గుబ్బపు మచ్చేందర్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా గుబ్బపు మచ్చేందర్ మాట్లాడుతూ.... అక్కడున్న బాలికలకు దీవెనలు అందించారు. మన దేశ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందన్నారు. ఇది సాధారణంగా సోదరీమణులు తమ సోదరులైన రాజకీయ ప్రముఖులకు రాఖీ కట్టి వారి రక్షణ కోసం ప్రార్థించే ఒక కార్యక్రమం అని వివరించారు. ఇది సమాజంలో సోదరభావం మరియు ఐక్యతను పెంపొం దించడానికి ఒక అవకాశంగా ఉపయోగ ఎడుతుందని చెప్పారు. భారతదేశ గొప్పతనం , సంస్కృతి, విభిన్న రీతిలో చేసుకునే పండుగలు విదేశాల్లో చెప్తుంటే అమెరికా జాతీయులు గర్వంగా ఫీల్ అవుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నేను ఎక్కడ ఉన్న తన ప్రాంతం అభివృద్ధి కోసం తన ప్రాంత ప్రజల క్షేమం కోసమే అహర్నిశలు కృషి చేస్తానని నేను విదేశాల్లో ఉన్న జిఎంఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు నారాయణఖేడ్ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం సేవా కార్యక్రమాలు చేయడం అభినందిస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అమలు చేయాలని ప్రజల మనసులు దోచుకొని ప్రజలతో మమేకమవుతూ ప్రజల కష్టసుఖాల్లో తోడుండాలని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.

## 13 లోగా దరఖాస్తు చేసుకోవాలి

– డిఏఓ దేవకుమార్



**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 10:** ఈనెల 13 లోపు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారి ఏ దేవకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ కొత్త పట్టా పాస్‌బుక్‌లతో ఈనెల 13లోపు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ సూచించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి, జూన్ 5 వరకు కొత్త పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతుబీమా పథకం-2025 పాలసీలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏఈవో లు రైతుబీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపడతారని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి అనిత



**బషీరాబాద్ ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** కొత్తగా పట్టా పాస్ బుక్కులు వచ్చిన రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అనిత తెలిపారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ18 నుండి 59, సంవత్సరాలు ఉండాలి 1966 ఆగస్టు 14 నుండి 14 ఆగస్టు2007, మధ్య జన్మించి ఉండాలి, 05 జూన్ 2025 కొత్త పాస్ బుక్ ఉన్నవారు సంబంధిత రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కుటుంబ సభ్యులు సమర్పించిన దరఖాస్తులు అంగీకరించబడవు, ఇంతకుముందు రైతు బీమా చేసుకొని ఉండి కూడా ఏదైనా మార్పులు ఉంటే అనగా నామిని మార్పు కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చు, పుట్టిన తేదీ రైతు బీమా లో పేర్లు తప్పుగా ఉన్న ఇంతకుముందు నమోదు చేసుకున్న రైతులు మరి ఏదైనా మార్పులు చేర్పులు చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చు, భీమకు జత చేయవలసిన పత్రాలు దరఖాస్తు ఫారం, పూర్తి వివరాలతో స్పష్టంగా నింపాలి, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా పాసుబుక్ జిరాక్స్ తహసిల్దార్ డిజిటల్ సంతకం అయినా డిఎస్ పేపర్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ గతంలో భూమి ఉండి రైతు బీమా దరఖాస్తు చేసుకోని వాళ్ళు కూడా దరఖాస్తు ఇప్పుడు చేసుకోవచ్చు దరఖాస్తు ఇవ్వవలసిన చివరి తేదీ 12. ఆగస్టు 2025 మీ అప్లికేషన్ ఫారం మీ గ్రామాలకు సంబంధించిన క్లస్టర్ ఏఈఓకుఇవ్వాలి, జీవన్గి క్లస్టర్ సంబంధించిన దరఖాస్తులుఏఈఓ నవీన్ కు అందజేయాలి,లేదా బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం (రైతు వేదిక)లో ఇవ్వాలిఅని బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారి అనిత తెలిపారు.

## అంగరంగ వైభవంగా బౌరంపేట శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల వేడుకలు

### - పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 10(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి శ్రావణమాస బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అర్కల అనంత స్వామి ముదిరాజ్, సాయి యాదవ్, షామీర్పేట్ హనుమంతరావు, కొర్ర శంకర్ నాయక్, 125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, సత్తి రెడ్డి, మహిపాల్ రెడ్డి, 24 వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ఆకుల బాబు, రవీందర్ నాయక్, బైండ్ల గోపాల్, బాలకృష్ణ, విష్ణు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## జంట నగరాలలో సెంట్రింగ్ యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### - అభినందించిన మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ జంట నగరాలలో సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్-కూకట్ పల్లి శాఖ నూతన కార్య వర్గం ఎన్నికైన సందర్భంగా యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సెం ట్రింగ్ యూనియన్ కార్యవర్గం కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలవాలని, అవసరమైనప్పుడు తనను సంప్రదిస్తే తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుకారాం, యూనియన్ అధ్యక్షుడు సత్యం, నారాయణ, ఫాల్గుణ రావు, తేజ, లక్ష్మీ నారాయణ, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అధికారిక కాన్వాయ్ వాహనానికి పూజలు



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 10 (ప్రజా జ్యోతి) :** ఎంతో ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ తాడ్ బంద్ హనుమాన్ దేవాలయంలో ఎస్సి,ఎస్టి,మైనారిటీ సంక్షేమశాఖ మైనారిటీల సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదివారం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు కేటాయించిన నూతన కాన్వాయ్ వాహనంతో పాటు మరికొన్ని వాహనాలకు ప్రసిద్ధి తాడ్ బంధ్ దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎంతో మహిమ కలిగిన దేవాలయంలో తన అధికారిక వాహనానికి పూజలు చేయించడం సంతోషం కలిగించిందని అన్నారు.అయితే తనకు మంత్రి పదవి వచ్చిన నాటి నుండి ప్రభుత్వం కేటాయించిన కాన్వాయ్ వాహనానికి పూజలు చేయడానికి సరైన ముహూర్తం లేనందువల్లనే ఆదివారం పూజలు చేయించినట్లు తెలిపారు.

# ఆనందోత్సవాలతో రాఖీ సంబరాలు





**మోమిన్ పెట్ ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** రాఖి పౌర్ణమిని పురస్కరిం చుకొని దుర్గం చెరువు గ్రామంలో ప్రజా జ్యోతి రిపోర్టర్ సుందర్ రాజ్. వారి అన్న కూతురు అక్క వాళ్లకు రాఖీలు కట్టి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది అక్క వాళ్ళు తమ్ముళ్లకు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది కూతుర్ల పేర్లు కవిత. విజయ. ప్రియా. సుస్మిత. తమ్ముళ్లు అశోక్. శ్రీకాంత్. వసంత్ కుమార్. అరవింద్. బావలు. కృష్ణ. రమేష్. ప్రమోద్ కుమార్. తండ్రులు. మారయ్య. కిష్టయ్య. సుందర్ రాజ్ ప్రజా జ్యోతి.రిపోర్టర్. తల్లులు. లక్ష్మి. నాగమణి. వినోద. ఇలాంటి రాఖీ పండు గలు జీవితకాలమంతా జరుపుకోవాలని తల్లిదండ్రులు బిడ్డలను ఆశీర్వదించాలి మోమీర్పేట్ . ఆడపడుచులు పుట్టింటికి చేరుకుని అన్నా చెల్లెళ్ల ఆత్మీయ అనురాగాలలో పలకరించుకున్నారు. ఏ ఇంట్లో చుసిన ఆడపడుచుల సందడి కనిపించింది. అన్నలు తమ్ముళ్లకు రాఖీ కట్టిన అక్క చెల్లెలు వారి ఆత్మీయతను చాటుకున్నారు. ఎన్ని పనులు ఉన్నా వదులుకొని ఇద్దరి మధ్య ఉన్న చిన్ననాటి జ్ఞాపకాలను తలుచుకుంటే ఇలాగే కలికాలం ఉండాలంటూ ఆశీస్సులు తీసుకున్నారు. మూమెంట్ మండలంలోని పలు గ్రామాలలో ఆడపడుచుల ఆనంద సవానికి అవతల్లేకుండా పోయాయి. అంతేకాకుండా దుకాణాలలో కూడా రాఖీలు మిల మిల మెరిసే రంగురంగుల రూపాలతో పాటు బంగారం వర్ణం లా రాఖీలు అందుబాటులో ఉండటంతో దుకాణాలలో నెలకుంది. పదిహేను రోజులపాటు ఈ రాఖీ సంబరాలు కొనసాగుతాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో రాఖీలు కట్టిన చెల్లెలు లకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీస్సులు తీసుకున్నారు.

# కాలం చెల్లిన ప్రభుత్వ కార్యాలయాలు

- పెచ్చులూడుతున్న వైనం - ప్రమాదం జరిగితే కానీ పాటించుకోరా!
- కార్యాలయంలోకి అడుగుపెట్టిన అందరూ పైకి చూడాల్సిందే





**తాండూర్ ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే కార్యాలయం శిథిలవస్తస్థితికి చేరుకుంది. గత 36 ఏళ్ల క్రితం నిర్మించిన తాహసిల్దార్ కార్యాలయం లోపల భాగంలోని పై పెచ్చులు ఊడిపడుతూ ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు రిజిస్ట్రేషన్‌ల కోసం రైతులు, ప్రజలు, విద్యార్థులు వివిధ రకాల పనుల కోసం కార్యాలయానికి వస్తుంటారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు కూడ భయం పుట్టించే విధంగా పైపెచ్చులు ఊడి పడుతూ ఎప్పుడూ ఎవరిపైన సిమెంటు పెచ్చులూడి పడతాయో అనే భయంతో కాలం వెల్లదీస్తున్నట్లు కనిపిస్తుంది. అవసరం లేని చోట్ల లక్షలాది రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మిస్తారు కానీ ప్రజలతో రద్దీగా ఉండే ఈ కార్యాలయాలను మాత్రం పట్టించుకోరా అంటూ ప్రజా ప్రతినిధులు పాలకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదే ప్రాంగణంలోని వెటర్నరీ ఆసుపత్రి పూర్తిగా కూలిపోయే స్థితికి చేరుకుంది. వివిధ రకాల పశువులను తీసుకువచ్చే రైతులు ప్రజలు భయంతో ఆ కార్యాలయంలోకి అడుగుపెట్టే సన్నివేశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రమాదం జరిగితే కానీ ఉన్నతాధికారులు స్పందించారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

## భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కాలనీలను సందర్శించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (ప్రజాజ్యోతి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందావనం లో వరద నీరు రోడ్లపై ప్రవహిచడంతో సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షం వచ్చినప్పుడు శిల్ప బృందావనంలో వరద నీటి సమ స్యను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే వరద నీటి డ్రైనేజీ నిర్మాణం కొరకు నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు మొదలుపెట్టి సమస్యను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, నరసింహ రెడ్డి, మోజెస్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమం కోసం కొత్త చట్టాలను అమలు చేసిన ఘనత పుంజాల శివశంకర్ కే దక్కుతుంది

### హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (ప్రజాజ్యోతి) :** హిందూ బీసీ సంక్షేమం కోసం ఎన్నో కొత్త చట్టాలు అమలు చేసి, బీసీ రిజర్వేషన్ల కొరకు అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి పుంజాల శివ శంకర అని హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ అన్నారు. హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో దివంగత నేత పుంజాల శివశంకర్ జయంతి సందర్భంగా హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పర్వత సతీష్ కుమార్ పటేల్ మాట్లాడుతూ పుంజాల శివశంకర్ కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా దేశంలో క్లిష్టమైన పరిస్థితిలో స్వర్గీయ మాజి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రత్యేక సలాహదారునిగా పనిచేశారని గుర్తు చేశారు. దేశం కోసం, బీసీ సంక్షేమ కొసం ఎన్నొ కొత్త చట్టాలను, రిజర్వేషన్ అమలు చేయడం తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ నాయకులు గాలిబు అమరేంద్ర, హిందూ బీసీ జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర పటేల్, కోలా జనార్ధన్, అంబేత్కర్ ఆజాద్ అధ్యక్షుడు కొంగర నరహరి, హిందూ బీసీ మహాసభ ప్రధాన కార్యదర్శి చింతల వెంకటస్వామి, కందికట్ల నరసింహ ముదిరాజ్, బత్తుల రాంనర్సయ్య పటేల్, జక్కుల నాగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 10 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డు రాంగోపాల్ ఎంక్లేవ్ లో 20లక్షల బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలనుండి స్థానిక కాలనీ వాసులు ఎదురుచూస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తాను బోర్డు ఉపాధ్యక్షులుగా ఉన్న సమయంలో ఛేసిన అభివృద్ధి తప్ప ఎలాంటి పనులు జరగలేదన్నారు. రాబోయే రోజుల్లో మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో పలు అభివృద్ధి పనులు ఛేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం ఛేస్తున్నామని తెలిపారు. అనంతరం కాలనీ ప్రసిడెంట్, జనరల్ సెక్రెటరీ మానయ్య, శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతు బోర్డు సభ్యురాలిని కలిసి తమ కాలనీ సమస్యలను వివరించగా వెంటనే స్పదించి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మందుంటామని, కాలనీ డ్రైనేజీ పనులను పూర్తి చేసి, అనంతరం రోడ్ల నిర్మాణం చేపడతామని తెలియజేసారని అన్నారు. అదేవిదంగా గతంలో ఆమె హయాంలోనే కాలనీలో డ్రైనేజీ, తారు రోడ్డు,బిటి రోడ్డు, మంచినీటి పైపులైను పనులు జరిగాయని, మళ్ళీ నామినేటెడ్ సభ్యురాలుగా అభివృద్ధి పనులు ఛేపట్టడం అభినందనీయ మని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ప్రతీక్ జైన్,సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు రమేష్ రెడ్డి, సుకుమార్, శ్రీధర్, ప్రసాద్, శారద, రాజకన్య, గడియ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను కేంద్రం అమలు చేయాలి

### - సిపియం, ప్రజా సంఘాల డిమాండ్



**తాండూర్ ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ లను అమలు చేసెందుకు పార్లమెంట్ లో చట్టం చేయాలని సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రోజు తాండూర్ పట్టణంలో సిపిఎం ప్రజా సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం కోసం శాసనసభ ఆమోదం తెలిపిన విధంగానే దేశవ్యాప్తంగా కూడా అమలు చేసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య, సిపిఎం నాయకులు కృష్ణ, ఆశీర్వాదం,బస్వరాజ్, జి రత్నం తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ అనురాగానికి ప్రతిక

### - రాఖీలు కట్టిన ఆడపడుచులు ఆనందంలో అన్నదమ్ములు



**తాండూర్ ఆగస్టు 10 ప్రజాజ్యోతి :** అక్క, తమ్ముడు, అన్న చెల్లెల మధ్య ఆత్మీయ అనురాగానికి రాఖీ పండగ ప్రత్యేకంగా నిలుస్తుందనే దానికి ఇదే నిదర్శనంగా చెప్పొచ్చు. సుదూర ప్రాంతాల నుండి పుట్టింటికి చేరుకునేందుకు ఎంతో ఆత్రుతతో ఆడపడుచులు రావడం సందడిగా కనిపించించింది. ఆదివారం రోజు తాండూర్ మండలం అంతారం గ్రామంలో రాఖీ పండుగ సంబరాలు ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. అన్న చెల్లెళ్ల కిఅక్క తమ్ముడికి ఉన్న ఆత్మీయ అనురాగాలను ఒకరికొకరు పంచుకుని మిఠాయిలు తినిపించి రాఖి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. వారం పాటు సాగె ఈ రాఖి ఉత్సవాలు ప్రతి ఇంట సంతోషాన్ని నింపుతుంది. ఈ కార్యక్రమంలో పుట్టింటి ఆడపడుచులతో పాటు అన్నదమ్ములు ఇతర బంధువులు ఆత్మీయంగా పలకరించుకున్న సన్నివేశాలు కనిపించాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ నాయకుడు శ్రీరాములు అరుణ దంపతుల కుమార్తె వివాహ వేడుక ఆదివారం న్యూ బోయిన్పల్లి లోని తెలంగాణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దండగుల యాదగిరి, పుష్ప రెడ్డి, మల్లికార్జున్ యాదవ్, అక్థార్, షహేన్నా, శివ చౌదరి, రమణ, హరి ప్రసాద్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం భక్తులకు పవిత్రమైన మాసం



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 10 (ప్రజాజ్యోతి) :** శ్రావణమాసం బోనాల పండుగ పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం కార్ఖానా, మడ్‌ఫోర్డ్, సిఖ్‌విలేజ్, అంబేద్కర్ గుడిసెలు, శ్రీరాంనగర్, అంబేద్కర్ నగర్‌లలోని అమ్మవార్ల ఆలయాలలో రాష్ట్ర బ్రేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నగేష్, బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఆదివారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతు శ్రావణ మాసం ఎంతో పవిత్రమైందని,ఈ మాసంలో అమ్మవార్లకు పవిత్రంగా పూజలు చేసినట్లైతే మొక్కులు నెరవేరుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, దేవరాజ్, కుమార్ గౌడ్,ప్రవీణ్ దేవాలయ కమిటీ సభ్యులు వివేక్,సంతోష్, రాకేష్, అనిల్, అశోక్, యాదయ్య, మహేష్, మొగిలి, బిక్షపతి, రాజు, జహంగిర్, నాగరాజ్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 10 (ప్రజాజ్యోతి) :** శ్రావణమాస బోనాల జాతర సందర్భంగా కంటోన్మెంట్ 3వ వార్డు కార్ఖానా మహంకాళి ఆలయం, మడ్ ఫోర్ట్ ముత్యాలమ్మ ఆలయం,7వ వార్డు ఆర్ టి సి కాలనీ, లాలమియా బస్తీలోని మహంకాళి ఆలయాలను ఆదివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రావణమాసం ఎంతో పవిత్రమైందని,భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే మొక్కులు తీరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మాధవ్ సింగ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, జనరల్ సెక్రటరీ సంతోష్ కుమార్, జయలక్ష్మి గార్డెన్ అధినేత రాఘవ రెడ్డి, జితేందర్, మురళి, అంబేద్కర్నగర్, కిరణ్, కుమార్, రామారావు, విజయరావు, మహేందర్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కోట బురుజుల రక్షణకై హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ తో మంతనాలు

### డాక్టర్ పేట భాస్కర్, చెన్న విశ్వనాథం

కోరుట్ల ఆగస్ట్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి

చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజుల రక్షణకై అనేక రకాలుగా పోరాటాలు చేసినప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని ఇక న్యాయ పరమైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి చంద్ర కుమార్ తో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ నేత చెన్న విశ్వనాథం లు మంతనాలు జరిపారు.ఆదివారం కోరుట్ల ఐబి గెస్ట్ హౌస్ లో జస్టిస్ చంద్రకుకమార్ ను కలిసిన కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు పేట భాస్కర్, చెన్న విశ్వనాథంలు బురుజు స్థలాలకు సంబంధించిన పూర్వాపరాలు తెలియజేశారు. మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల గురుజు స్థలాల్లో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయాని పురావస్తు శాఖ పరిధిలో దాదాపు రెండు వందల పిట్లు దూరంలో వున్న జివోలను రియల్టర్లు కొందరు స్థానిక రాజకీయ పార్టీల నాయకులను మేనేజ్ చేసుకుని రద్దు చేయించారని ప్రస్తుతం బురుజుల పరిధిని పదిహేను పిట్లకు కుదించి జివో తెచ్చారని వివరించి సంబంధిత పైల్లను అందించారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ బురుజులకు సంబంధించిన పూర్వాపరాలు అన్ని పరిశీలించినట్లు ఇది న్యాయ బద్ధమైన పోరాటమని ఇక్కడి ప్రజలకు అండగా తాను వుంటానని భవిష్యత్తులో పరిరక్షణ సమితి పక్షాన హైకోర్టు స్థాయి న్యాయ పోరాలకు సహకరిస్తామన్నారు.



## గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ కు సన్మానం

కోరుట్ల ఆగస్ట్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి

జగిత్యాల జిల్లా కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రోజున ఘనంగా సన్మానించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ



కటుకం గణేష్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.కటుకం గణేష్ మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జింధం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, కటుకం దివాకర్, దశరథం, ఎంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవా సమితి స్థాపన

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సామాజిక సమరసత, విద్యా ప్రోత్సాహం, నిరుపేదలకు చదువు భరోసా, దుఃఖితులకు ఆదరణ, వైద్య సహాయం వంటి విభిన్న రంగాలలో సేవలందించాలనే లక్ష్యంతో నేతాజీ సేవా సమితి అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్ శ్రీనాథ్ గారిని సన్మానించారు.

సమితి పదవులు:
అధ్యక్షుడు: చెట్కూరి దినేష్
ఉపాధ్యక్షులు: షేక్ వాజీద్, మందటి రాము, కొలనూరి ఈశ్వర్
ప్రధాన కార్యదర్శులు: మందటి భాను, బుర్రవేని ప్రవీణ్, అజ్మీరా విశ్వనాథ్




కోశాధికారులు: కోడిముంజ అంజి, వంగ శ్రీనివాస్, శెనిగరపు శ్రీనాథ్, షేక్ అన్వర్
వ్యవస్థ విభాగం సభ్యులు:
మరవేని రంజిత్ కుమార్, ధొంఉకుల కళ్యాణ్, నూకల కిరణ్, కన్నమనేని వినయ్, పెండ్యాల శివ, గున్నాల నవీన్, గొనె వినీత్, పందిర్లా వినీత్, చిందు శ్రీనివాస్, లాగిశెట్టి దేవేందర్, ఉల్లి భాను, పొన్నాల వెంకటేష్, మల్లారపు మహేష్, కానబోయిన ప్రకాష్, ఎర్పుల మహేష్, వరుస రాకేష్, మూడవత్ తిరుపతి, సనత్ రెడ్డి, అనుదీప్, గంట చందు, మహ్మద్ సబ్బు, లాగిశెట్టి దేవేందర్, సాయికృష్ణ తేజ
కార్యవర్గ సభ్యులు:
రుద్రోజు సాయితేజ, చెట్కూరి అరవింద్, కొప్పుల నవీన్, తాళ్లపెల్లి సాయికృష్ణ, సంబ్బు ప్రశాంత్, గోసకుల మధు, ఉదయ్ లు కమిటీల్లో ఎన్నికయ్యారు

## నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

- రైతుకు రక్షణ దేశానికి భద్రత
- మన భద్రత మనకు రక్ష

జగిత్యాల, ఆగస్ట్ 10, ప్రజాజ్యోతి: ప్రతి సంవత్సరం ఆగస్ట్ 11న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం భారత వ్యవసాయ రంగానికి ఒక కీలక గుర్తింపుగా నిలుస్తోంది. ఈ రోజు కేవలం పురుగుల ప్రభావంపై అవగాహన కల్పించడానికే కాదు, రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించేందుకు, వ్యవసాయాన్ని సుస్థిరంగా మార్చేందుకు, దేశ ఆహార భద్రతను సంరక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.
నులిపురుగులు పంటలపై పడే నష్టాలలో అత్యంత ప్రమాదకరమైనవి. రైతుల కష్టాలు ఈ పురుగుల వల్ల గణనీయంగా పెరుగుతున్నాయి. కోట్ల రూపాయల విలువ చేసే పంటలు నష్టపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు, రైతు సంఘాలు, విద్యార్థి వర్గాలు సమిష్టిగా చైతన్యంతో ముందుకు రావాలి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్, కృషి విజ్ఞాన్ కేంద్రాలు వంటి శాస్త్రీయ సంస్థలు రైతులకు శిక్షణ అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలు, గ్రామ సచివాలయాలు, వ్యవసాయ విభాగాల ద్వారా బయోకంట్రోల్, సేంద్రీయ పురుగుమందుల వినియోగం, సున్నిత పద్ధతులపై అవగాహన కల్పిస్తోంది. నకిలీ పురుగుమందుల సరఫరా, అక్రమ వ్యాపారాలపై నూతన భారత న్యాయ సంహిత ప్రకారం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. అధిక రసాయన వినియోగం వల్ల వాతావరణ



కాలుష్యం, నీటి మాలిన్యం, పిండప్రాణులకు హాని జరుగుతోంది.
ఈ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గ్రామస్థాయిలో రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత పాల్గొనేలా చైతన్య ర్యాలీలు, పతాక ప్రదర్శనలు, నాటకాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామీణ ప్రాంతాల్లో బహుళ భాషల్లో అవగాహన పత్రికలు, బహిరంగ ఉపన్యాసాలు, టెక్నాలజీ సహాయంతో మొబైల్ అప్లికేషన్లు అందుబాటులోకి తేవాలి. పంటల విషయంలో రైతు స్వయం నిర్ణయం తీసుకునేలా శిక్షణ అవసరం.
ఈ దినోత్సవం వ్యవసాయ రంగాన్ని పురుగుల భయాల నుంచి విముక్తి కల్పించే ఉద్యమంగా మారాలి. ఇది కేవలం వ్యవసాయ ఘటన కాకుండా, దేశ భద్రతను పరిరక్షించే జాతీయ సంకల్పంగా అభివృద్ధి చెందాలి. రైతు విజ్ఞానం, ప్రజల సహకారం, ప్రభుత్వ చర్యలు కలిసొచ్చినపుడే పురుగులపై విజయం సాధించవచ్చు. కనుక ఈ ఆగస్ట్ 11న ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి, ప్రతిరైతు ఆచరణాత్మకంగా ఈ దినోత్సవాన్ని గౌరవించాలి. రైతు రక్షణే దేశ రక్షణ అనే నినాదంతో ప్రతి మనసులో చైతన్యానికి బీజం వేయాలి. సురక్షిత వ్యవసాయం సమృద్ధి సమాజానికి పునాది.

పేగుల్లో పురుగులు కారణాలు మరియు జాగ్రత్తలు
మట్టిగోడకు వేసిన సున్నం, చాకుపీసులు, బలపాలు, బియ్యంలో మట్టిగడ్డలు వంటి పదార్థాలు తినడం, మూతపెట్టని లేదా సరిగా నిల్వ చేయని ఆహారం తినడం, పారిశుధ్య పద్ధతులు పాటించకుండా మలవిసర్జన చేయడం, శుద్ధి చేయని నీరు తాగడం, గోళ్లను కత్తిరించకపోవడం, ఉడికించని మాంసం లేదా ఆహారం తినడం, చెప్పులు లేకుండా తిరగడం వంటివి పేగుల్లో పురుగులు పెరగడానికి దారితీస్తాయి.
పురుగుల రకాలు
నులిపురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఎలికపాములు, దారపు పురుగులు, నీరుగడ్డ పురుగులు, మాంసపు పురుగులు వంటి అనేక రకాల పరాన్నజీవులు మన పేగుల్లో పెరుగుతాయి.
సాధారణ లక్షణాలు
మలద్వారం చుట్టూ దురద, ఆడపిల్లల్లో తెల్లబట్ట, మూత్రనాళంలో మంట, ఎక్కువసార్లు మూత్ర విసర్జన, శరీరమంతా దురదలతో కూడిన దద్దుర్లు, పొడిదగ్గు, ఉబ్బసం, కడుపునొప్పి, విరేచనాలు, నీరసం, రక్తహీనత, బరువు కోల్పోవడం, కాలేయం పెరగడం.
గృహచికిత్సజి
ఉల్లిపాయ రసాన్ని తాజాగా తీసి మూడు నుంచి ఐదు చుక్కలను ఒక టీ స్పూన్ నీళ్లలో కలిపి రోజుకు రెండు నుంచి మూడు సార్లు తీసుకుంటే నులిపురుగులు నివారణ అవుతాయి.
నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహారం లోపం, రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధిలో మందగమనం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కనుక ముందస్తు జాగ్రత్తలు పాటించి, పిల్లలకు ఆరోగ్యకరమైన ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించాలి.

## పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీక రేషన్ కార్డు .

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.
- అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం.
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.
- ఎల్లారెడ్డిపేట మండలంలోని లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు10 (ప్రజాజ్యోతి)
రేషన్ కార్డు అనేది ప్రతి పేదవారికి ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని సాయిమణికంఠ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ వెల్లడించారు.వీటి ద్వారా పేదలకు ప్రతి నెల రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1494 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2999 మంది కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా ప్రతి లబ్ధి దారుడు రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర



నమోదు చేసి అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు మొత్తం 20838 రేషన్ కార్డులు ఉన్నాయని వెల్లడించారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా ముఖ్యమైన, కీలక డాక్యుమెంట్ అని తెలిపారు. ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.
సరఫరాల అధికారిని శ్రీలత, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సవేరా బేగం, వైస్ చైర్మెన్ గుండా డి రాంరెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్,ఎల్లారెడ్డిపేట మండల డిప్యూటీ తహసిల్దార్ మురళీ కృష్ణ, స్థానిక కాంగ్రెస్ పార్టీనాయకులు, సంబంధిత రెవెన్యూ అధికారులు,రేషన్ డీలర్లు, రేషన్ కార్డుల లబ్ధిదారులు,పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి

### చొప్పదండి లో నిర్వహించిన ఓబీసీ పోరుబాట పుస్తక ఆవిష్కరణ లో వక్తలు

చొప్పదండి, ఆగస్టు 10(ప్రజా జ్యోతి):

బీసీ లకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని పలువురు వక్తలు కోరారు. ఆదివారం స్థానిక గీర్వాణి బి ఈ డి కళాశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు.బీసీ లు అందరూ ఐకమత్యం తో కలిసి మెలసి ఉండి రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఓబీసీ ల ఐక్యత కోసమే సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి 'ఓబీసీ పోరుబాట' అనే పుస్తకాన్ని రాశారని అన్నారు. ఓబీసీ లు అన్ని రంగాల్లో రాణించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ



సమాయత్తం కావాలని సూచించారు. అనంతరం ఓబీసీ ల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చిలుక రవీందర్, వాసాల రమేష్, తౌటు మురళీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇప్పనపెల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎలిగేటి తిరుపతి, నాయకులు మునిగాల సుధాకర్, ఎన్నం మనోహర్, నాగభూషణం, రాజేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల,ఆగస్టు 10, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామంలో 27 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఇటీవల 6 లక్షలతో వేసిన త్రాగునీటి పైప్లైన్ ను ప్రారంభించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.అంతకు ముందు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు ,ఎల్లారెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి, నాదెం శంకర్,బక్కశెట్టి అంజన్న, బోలీశెట్టి గంగారెడ్డి, నీరటిగంగారెడ్డి,మల్లారెడ్డి,మహేశ్వర్ రావు,రాజేశ్వర్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్,డిఈ లు మిలింద్ రామారావు,ఎంపీవో రవి బాబు,గ్రామ నాయకులు, తదితరులు పాల



## దేశాయిపేటలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

చొప్పదండి, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి):

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలం దేశాయిపేటలో ఆదివారం గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు పెరుమాండ్ల శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో



ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్ పెరుమాండ్ల రవి, మాజీ సర్పంచ్ జక్కయ్య, మాజీ ఎంపిటిసి తిరుపతి, హన్మంత రెడ్డి, మోహన్ గౌడ్, క్రిష్ణ,పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మావురపు రాములు, కడారి శంకర్, ఎన్నం మనోహర్, అనుమల్ల సత్యం, దూస కైలాసపతి, బండారి రాజేష్, కళ్యాణపు శ్రీనివాస్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, ఎన్నం మునీందర్, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, కూకట్ల రాజేష్, ఓరుగల రమేష్, వెల్మ కృష్ణారెడ్డి, కొత్తూరు అజయ్, ఎరుకల.పరశురాములగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు నివాళి

చొప్పదండి, ఆగస్టు10(ప్రజా జ్యోతి):



చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం మోహన్ రెడ్డి (70)ఇటీవల అనారోగ్యానికి గురై చనిపోగా భౌతిక కాయానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదివారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

సైదాపూర్, ఆగస్టు 10, ప్రజా జ్యోతి :
మండలంలోని అమ్మను గుర్తి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పులు, శివశక్తుల తో బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా పోచమ్మ దేవాలయం వద్దకు వెళ్లి గ్రామ ప్రజలు ముక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలి... పసుమర్తి చందర్ రావు.

సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి).

సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చెర్రీస్ రెస్టారెంట్ నందు ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య రాజకీయ చైతన్య సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు వందనపు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో ఆర్యవైశ్యులకు సమచిత స్థానం కల్పించాలని,అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుంటూ, పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులకు అండగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సోమశెట్టి శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్,జిల్లా సమన్వయకర్త చారు గుండ్ల లక్ష్మి వెంకట నరసింహారావు,జిల్లా మెంబర్షిప్ ఇంచార్జ్ పసుమర్తి గోపాలరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి వెంకట రామకృష్ణారావు,మాజీ ఎంపీటీసీ గంగిశెట్టి ప్రసాద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసుదేవరావు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు, మండల కార్యదర్శి పోలిశెట్టి శివకుమార్,పట్టణ కార్యదర్శి వంటిపల్లి ఆదినారాయణ,కోశాధికారి పెనుగొండ రమేష్,కొత్తూరు కోటేశ్వరరావు,గుడిమెట్ల రామకృష్ణ,దోసపాటి ప్రసాద్, చవ్వా సన్నీ,వెంసూరు మండల అధ్యక్షులు నడిపల్లి వాసు,కల్లూరు మండల సతీష్,సత్తుపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు



అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు,నడిపల్లి పాల్గొన్నారు.

## నా పుట్టినరోజుకు బొకేలు, శాలువాలు వద్దు... ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి).

సాధారణంగా ఒక మనిషి ఎక్కువ పబ్లిసిటీ అవ్వాలని కోరుకుంటారు. పండగలకు, పబ్బాలకు లేదా పుట్టినరోజు వేడుకలకు హంగు ఆర్భాటం చేసుకొని,పబ్లిక్ లో తమ ఇమేజ్ ని పెంచుకోవాలని, పబ్లిక్ అందరికీ నేను తెలియాలని



ఎంతగానో, వివిధ రకాలుగా ఫ్లెక్సీలతో, పేపర్లలో ఫోటోలు రావాలని కోరుకునే ఈ రోజులలో,ఒక సాధారణ వ్యక్తి కూడా కాదు, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు అయిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన పుట్టినరోజు ఆగస్టు 11న కావడంతో తానే స్వయంగా పేపర్ స్టేట్మెంట్ ఆదివారం అందజేశారు. నా పుట్టినరోజు హంగు ఆర్భాటాలు వద్దు,బొకేలు శాలువాలు అసలే వద్దు, నా కోసం పెట్టే ఖర్చు చిన్నారులకు,విద్యార్థులకు పెన్నులు,పుస్తకాలు,నోట్ బుక్స్,భోజనం చేయడానికి ప్లేట్స్,ఇంకా ఖర్చు పెట్టాలి అనుకున్న వారు హాస్టల్లో ఉన్న పిల్లలకు ఏదో ఒక రూపంలో సహాయ, సహకారాలు వారికి అందజేయండి, అని వారే స్వయంగా తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సాధారణంగా వచ్చి విషెస్ చెప్పండి,ఏమి పట్టుకు రావద్దు అని అన్నారు. ఒక వి ఐ పి వ్యక్తి ఈ విధంగా స్టేట్మెంట్ ఇవ్వటం మాటల కాదు, ఆమె మంచితనానికి నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## కల్వర్టర్ ని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

చర్ల , ఆగస్టు 10:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో ఆదివారం సుబ్బంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని బీ ఎస్ రామయ్యనగర్ లో ద్విచక్ర వాహదారుడు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కల్వర్టును ఢీకొని ప్రమాదానికి గురయ్యాడు .వివరాల ప్రకారం ద్విచక్ర వాహనదారుడు నిజామాబాద్ కి చెందిన శ్రీరామ్ రవి చర్ల మండలంలో ని



గొల్లగూడెం ఇసుక ర్యాంపులో కొంతకాలంగా పనిచేస్తూ ఉన్నాడు. ఆదివారం ఉదయం చర్ల మండలం నుంచి గొల్లగూడెం ఇసుక ర్యాంపుకు వెళ్లే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కల్వర్టు ను ఢీకొని ప్రమాదానికి గురై తీవ్రముగా గాయపడ్డాడు . ప్రమాదానికి గురి అయిన శ్రీ రాం రవిని స్థానికులు హుటాహుటిన చర్ల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చర్ల మండల సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ ప్రధమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి పంపించటం జరిగింది. ఈ సంఘటన గురించి తెలుసుకున్న చర్ల మండల ఎస్సై కేశవ్ సుబ్బంపేటలో ప్రమాదానికి గురి అయిన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ప్రమాదానికి గురి అయిన ద్విచక్ర వాహనాన్ని చర్ల పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

## అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన ప్రముఖ న్యాయవాది.

### కల్లూరు మండల అంబేద్కర్ నగర్ వాసి ఉబ్బన రామ కృష్ణ.

కల్లూరు, ఆగష్టు 10 ప్రజా జ్యోతి

ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సధస్సుకు కల్లూరు పట్టణ అంబేద్కర్ నగర్ కి చెందిన ప్రముఖ న్యాయవాది ఉబ్బన రామ కృష్ణ ఎంపికైన్నారు. ఆగష్టు 16 న వియతానం రాజధాని హనోయ్ లో జరగనున్న సదస్సులో పాల్గొనున్నారు. ఈ రోజున ఖమ్మం లో జరిగిన ఓ కార్యక్రమంలో %వాదీ×% లైఫ్ ఇన్సూరెన్స్ లో అయన చేసిన సేవలను అధికారులు కొనియాడారు. అంతర్జాతీయ సదస్సుకు కల్లూరు పట్టణవాసి వెళ్లడం ఎంతో అభినందనీయమని పలువురు అభినందించారు. రామకృష్ణ చేస్తున్న సేవలకు, మంచితనానికి దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. అనంతరం ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్సు టీవిస్ -3 ఏరియా డి.ఆర్.ఎమ్ కె.శ్రీనివాసరావు, ఖమ్మం డివిజనల్ మేనేజర్ రామకృష్ణ ను సన్మానించి శుభాకాంక్షలు



ఏ.సంతోష్ రెడ్డి, టీ.ఎమ్ కె.నర్సింహారావు, తెలియజేశారు.

## గంగమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



కారేపల్లి, ఆగస్టు 10, ప్రజా జ్యోతి :
సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి ఎక్స్ రోడ్ లింగం బంజరలో ఆదివారం గంగమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆ గ్రామానికి చెందిన రేళ్ల సత్యనారాయణ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని వితరణగా ఇచ్చారు.ప్రముఖ పురోహితుడు గోదావరి ఈశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో బంజర తుమ్మలకుంట ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి గుడి చైర్మన్ పురం అంజయ్య, కమిటీ సభ్యులు బడుగుల శీను,పురం రామరాజు,బడుగుల చిన్న లింగయ్య,భాష్యం కృష్ణ,భాష్యం రామారావు,మొగిలిచర్ల రాంబాబు,యాదవ కుల సంఘం పెద్దలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లీలాకుమారి మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి.

సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి).

పట్టణంలోని తుమ్మూరి రామారావు రోడ్ లో గల పత్తిపాటి లీలాకుమారి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినారు.



ఆమె మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి,తోపాటు ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో దాసరి చిట్టి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ కు విద్యారత్న అవార్డు

బూర్గంపహాడ్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):

హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటక్షన్ సర్వీస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వ్యక్తులకు అందించే విద్యారత్న అవార్డును మండలంలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ కు అందించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. హ్యూమన్



రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ ఇన్చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్త, స్వర్ణగిరి దేవాలయ ఫౌండర్ మన్నెపల్లి రామారావు చేతులమీదుగా బీఎన్ఆర్ విద్యారత్న అవార్డును అందుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గత 30 ఏళ్లుగా విద్యారంగంలో విశేష కృషిచేసి వేలాదిమంది విద్యార్థుల ఉన్నతికి మార్గదర్శిగా ఉన్న బీఎన్ఆరు రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యారత్న అవార్డు దక్కడం ఆనందంగా ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉత్తమ ఉపాధ్యాయునిగా గురుబ్రహ్మ అవార్డు, అంతర్జాతీయస్థాయిలో గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని సైతం బీఎన్ఆర్ అందుకున్నారు. మరెన్నో పురస్కారాలు బీఎన్ఆర్ పొందాలని మండల పురప్రముఖులు ఆకాంక్షించారు.

## ఘనంగా బోనాల పండుగ.

గుండాల. ప్రజా జ్యోతి 10
. గుండాల మండల కేంద్రంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు ఆదివారం గుండాల మండల కేంద్రంలోని అన్ని వర్గాల మహిళలు బోనాలతో సందడి నిర్వహించారు దప్పువాద్యాలతో బోనాలు ఎత్తుకొని బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టిన అనంతరం ముత్యాలమ్మ గుడి వద్ద బోనాలు సమర్పించారు ఒకేరోజు మండల కేంద్రంలోని అన్ని వర్గాల మహిళలు అధిక సంఖ్యలో బయలుదేరడంతో వీధులన్నీ సందడిగా మారాయి



## ముత్యాలమ్మ తల్లి బోనమెత్తిన ఏఎంసి భాగం

కల్లూరు ఆగస్టు 10 ప్రజా జ్యోతి

పట్టణంలో రామ నగర్ కాలనీ నందు కాలని వాసులు శ్రావణ మాసంలో పవిత్రంగా జరుపుకొనే ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకల్లో పాల్గొని ఆచారాల్లో అనుసారంగా కాలనీ



మహిళలతో కలిసి తల్లికి మొక్కి బోనమెత్తిన కల్లూరు ఏఎంసి చైర్మన్ శ్రీమతి భాగం నీరజ చౌదరి. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కుంచాల వీరయ్య, గురవయ్య,తమ్మిశెట్టి దుర్గారావు,తదితరులు.వచ్చిన కల్లూరు పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ,తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్,ఏనుగు సత్యంబాబు, మైనార్టీ నాయకులు ఎస్కే ఉస్మాన్, పెద్దబోయిన శ్రీను,తురాబ్ అలీ, రాజబోయిన శ్రీను,పొన్నూరు వెంకటేశ్వరరావు,పసుపులేటి శ్రీను, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సభ విజయవంతం

### వృద్ధులు వికలాంగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పెట్టకపోతే ఉద్యమం తప్పదు

### వేలాదిగా తరలివచ్చిన వికలాంగులు వృద్ధులు దివ్యాంగులు

పినపాక, ఆగష్టు 10(ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదని, ప్రతిపక్ష నాయకుడికి అసెంబ్లీకి వచ్చి అధికార పార్టీని అడిగే తీరిక లేదని ఇద్దరూ పేదలను దోచుకునే వారిని అధికార, ప్రతిపక్షాలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన భారీ దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సభకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అసమర్ధ ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అని మండిపడ్డారు. ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా దివ్యాంగులకు 6000, వృద్ధులకు 4000 పెన్షన్ పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. చేయూత పింఛన్ దారులకు ఇచ్చే పింఛన్ వెంటనే పెంచి ఇవ్వాలని లేదంటే సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఏపీలోనూ సీఎం చంద్రబాబు తీవ్ర వైకల్యం గల దివ్యాంగులకు నెలకు రూ.15 వేలు ఇస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమే నేడు తెలంగాణలో వృద్ధులకు అమలవుతున్న 2000, దివ్యాంగులకు 4000 పెన్షన్ అన్నారు. దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. పెన్షన్లే జీవనాధారంగా బతుకుతున్న దివ్యాంగులు, కిడ్నీ బాధితులు, కండరాల క్షీణత గలవారు తదితర అత్యంత పేదలకు చెందాల్సిన నిధులను వందల




ఎకరాలున్న భూస్వాములకు రైతు భరోసాగా ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ మాదిరిగానే సీఎం రేవంత్ రెడ్డి సైతం పెద్దలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. ఇక ముందు మోసపోవద్దన్న ఆలోచనతో దివ్యాంగుల గర్జన సభను ఆగస్టు 13న ఎల్బీ స్టేడియం వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కండరాల క్షీణత గలవారికి రూ.15వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులకు రూ.4వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కండరాల క్షీణత గలవారికి ఏపీలో ఎలాంటి ముందస్తు హామీలు ఇవ్వకపోయినా తమ విన్నపంతో సీఎం చంద్రబాబు రూ.15వేలుదివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులకు రూ.4వేలు ఇస్తున్నారన్నారు. కండరాల క్షీణత గలవారికి ఏపీలో ఎలాంటి ముందస్తు హామీలు ఇవ్వకపోయినా తమ విన్నపంతో సీఎం చంద్రబాబు రూ.15వేలు ఇస్తున్నారని, దాన్ని తెలంగాణలోనూ అమలు చేయాలన్నారు. లక్షలాదిమంది హైదరాబాదులో జరిగే ఈ సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లే పోగు వెంకటేశ్వర్లు, తిరుపతి సోంపల్లి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, వేలాదిమంది ప్రజలు, దివ్యాంగులు, వృద్ధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బూర్గంపహాడ్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):
బూర్గంపహాడ్ మండలంలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. తొలుత మండల పరిధిలోని సోంపల్లి పంచాయతీ బుడ్డగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు కుమార్తె అఖిల ఇటీవల అకాలమరణం చెందడంతో వీరాంజనేయులు కుటుంబాన్ని ఎమ్మెల్యే పాయం



వెంకటేశ్వర్లు పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన కర్నాటి పవన్కుమార్ను పాయం పరామర్శించారు. పవన్ కాలుకు సర్జరీ జరగడంతో విషయం తెలుసుకున్న ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, ఎర్రగొర్ల శ్రీనివాసరావు, నంద్యాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్.

### ఎస్కే గౌస్ ఉద్దీన్.

కారేపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలోని పదో వార్డుకు చెందిన కొండూరు సురేష్ రమణ కుమార్తె వివాహం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసిద్దీన్ పాల్గొని వారికి పెళ్లి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్ బహుకరించి నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, గడ్డం కోటి, నరేష్,జూపల్లి వెంకన్న



తదితరులు పాల్గొన్నారు.

## యూఎస్ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను ప్రయోగించనున్న ఇస్రో

భారత్-అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థలు ఇస్రో-నాసా కలిసి నిసార్ ఉపగ్రహ ప్రయోగాన్ని విజయవంతం చేశాయి. అనంతరం ఇరుదేశాలు అంతరిక్ష సహకారంలో మరో ముందడుగు వేయబోతున్నాయి. అమెరికా తయారీ 6,500 కిలోల కమ్యూనికేషన్ శాటిలైట్‌ను మరికొన్ని నెలల్లో ఇస్రో ప్రయోగించనున్నట్లు సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. అంతరిక్షశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నారాయణన్‌కు చెన్నైలోని ఓ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఇస్రో ఛైర్మన్ 1963లో ఇస్రోను స్థాపించినప్పుడు ఒకచిన్న రాకెట్‌ను అమెరికా విరాళంగా ఇచ్చిందని గుర్తుచేశారు. 1975లో అమెరికా ఇచ్చిన ఉపగ్రహ డేటాతో దేశంలో 2,400 గ్రామాల్లోని 2,400 టీవీలకు ఇస్రో సిగ్నల్స్ ఇచ్చి సామూహిక సమాచార మార్పిడిని ప్రదర్శించిందని వివరించారు. ఇప్పుడు మన సొంత లాంచ్‌వెహికల్‌తో అమెరికా ఉపగ్రహాలను భారత్ ప్రయోగిస్తోందనీ, ఇది అంతరిక్షంలో భారత్ గణనీయ వృద్ధిని సూచిస్తోందని నారాయణన్ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం శాటిలైట్ సాంకేతికత లేని ఒక దేశం, ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను తన సొంత రాకెట్ల నుంచి ప్రయోగించిందని ప్రశంసించారు.

## అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిలో భారత్ టాప్

### ఎలక్ట్రానిక్స్ మార్కెట్‌లో భారత్ ది కీలక పాత్ర ఫోన్ల తయారీలో మెరుపు వేగంతో పురోగతి కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

అమెరికాకు అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిదారుగా భారత్ అవతరించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ ఫోన్ల తయారీదారుగా మన దేశం ఉందన్నారు. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ మార్కెట్‌లో భారత్ పాత్ర నానాటికీ పెరుగుతోందని పేర్కొన్నారు. ఆదివారం రోజు బెంగళూరులో మెట్రో ప్రాజెక్టుల పనుల ప్రారంభోత్సవంలో రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రసంగించారు. గత 11 ఏళ్లలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఉత్పత్తి 6 రెట్లు పెరిగిందని ఆయన చెప్పారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం విలువ రూ.12 లక్షల కోట్లకు చేరిందన్నారు. వాటి ఎగుమతుల విలువ 8 రెట్లు పెరిగి, రూ.3 లక్షల కోట్లు అయిందని తెలిపారు. టెక్నాలజీ ఉత్పత్తుల తయారీలో భారత్‌ను ప్రపంచ హబ్‌గా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పం వల్లే ఇవన్నీ సాకారం అవుతున్నాయని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. పౌరులందరికీ టెక్నాలజీ చేరువ చేయాలనే విజన్‌తో కేంద్ర సర్కారు ముందుకు సాగుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2014లో భారత్‌లో కేవలం 2 ఫోన్ల తయారీ యూనిట్లే ఉన్నాయి. ఇప్పుడు మన దేశంలో 300కుపైగా ఫోన్ల తయారీ యూనిట్లు ఉన్నాయి. 2014 - 2015 ఆర్థిక సంవత్సరం నాటికి భారత్‌లో విక్రయమయ్యే ఫోన్లలో కేవలం 26 శాతమే దేశంలో తయారయ్యేవి. మిగతావన్నీ విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యేవి. ప్రస్తుతం భారత్‌లో విక్రయిస్తున్న ఫోన్లలో 99.2 శాతం ఇక్కడి యూనిట్లలోనే తయారవుతున్నాయి. 2014 నాటికి భారతదేశ ఫోన్ల తయారీ పరిశ్రమ విలువ రూ.18,900 కోట్లే. 2024 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ విలువ ఏకంగా రూ.4.22 లక్షల కోట్లకు పెరిగింది.

## నేటినుండి ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభం

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈఏపీసెట్ కౌన్సెలింగ్ పూర్తయ్యింది. బీటెక్‌లో కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-2025ను జేఎన్టీయూ ఇటీవల జరిగిన సమావేశంలో అధికారులు ఆమోద ముద్ర వేశారు. అన్ని యూజీ, పీజీ కోర్సులకు సంబంధించి సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్) ముసాయిదాపై ఇందులో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ కాలేజీల నుంచి సూచనలు స్వీకరించి, సిద్ధం చేసిన తుది నివేదికను అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం సమావేశంలో సమర్పించారు. ఈ సమావేశంలో తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలను అధికారులు ఆమోద ముద్ర వేశారు. ఈ విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఆగస్టు 11వ తేదీ నుంచి తరగతులు ప్రారంభంకానున్నాయి. జేఎన్‌టీయూహెచ్‌లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సులకు సెప్టెంబరు 12వ తేదీ నుంచి 14 వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 1200 మంది ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు తదితర విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఈ మేరకు సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు (సీశాబ్) సీట్లు కేటాయించింది. జోసా కౌన్సెలింగ్ తర్వాత దాదాపు 13,727 సీట్లు మిగిలిపోయాయి. అందులో ఎన్ఐటీల్లో 4,500, ట్రిపుల్ ఐటీల్లో 3 వేల వరకు సీట్లు ఉన్నాయి. మిగిలినవి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ (స్పా), కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యా సంస్థల్లో ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు సీశాబ్ 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తోంది. అయితే తాజాగా నిర్వహించిన తొలి విడతలో అన్ని సీట్లను కేటాయించినట్లు సమాచారం. ఈ కోటాలో 1,595 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 1,515 మందికి సీట్లు కేటాయించినట్లు సీశాబ్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు.

## 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

రాయలసీమకు జీవనాడి అయిన హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో కృష్ణా జలాల ప్రవాహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి తన మనసు పులకరించిపోయిందని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రాజెక్టు కింద ఉన్న చివరి భూములకు సైతం నీరందించాలనే తమ కల సాకారమవుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ప్రభుత్వం రికార్డు సమయంలో కాల్వల విస్తరణ పనులను చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ పనుల వల్ల ప్రస్తుతం హంద్రీ-నీవా కాల్వల్లో నీటి ప్రవాహం అత్యధిక సామర్థ్యంతో కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రతి ప్రాజెక్టును, ప్రతి చెరువును నింపి, చివరి ఆయకట్టు భూములను కూడా తడపాలన్నదే తమ ఆశయమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తున్నాయని తెలిపారు. రైతుల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం, తమ ప్రభుత్వ సంకల్పానికి మరింత బలాన్ని చేకూరుస్తోందని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## తుర్కియేలో భారీ భూకంపం

వాయువ్య తుర్కియేలో ఆదివారం సాయంత్రం భారీ భూకంపం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా ఒకరు మృతి చెందగా, మరో 29 మంది గాయపడ్డారు. భూకంప తీవ్రతకు 16 భవనాలు కుప్పకూలినట్లు తుర్కియే అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయ వెల్లడించారు. దేశంలోని అతిపెద్ద నగరమైన ఇస్తాంబుల్‌తో సహా పలు ప్రావిన్సుల్లో భూప్రకంపనలు సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.తుర్కియే విపత్తు నిర్వహణ సంస్థ (ఏఎఫ్ఏడీ) సమాచారం ప్రకారం, ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7:53 గంటలకు ఈ భూకంపం సంభవించింది. బలికేసిర్ ప్రావిన్స్‌లో భూమికి కేవలం 11 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూ ఉపరితలానికి అతి సమీపంలో భూకంపం రావడంతో నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని అధికారులు తెలిపారు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జీఎఫ్‌జెడ్) దీని తీవ్రతను 6.19గా నమోదు చేసింది. ఈ ఘటనలో భవన శిథిలాల కింద చిక్కుకున్న 81 ఏళ్ల వృద్ధుడిని సహాయక బృందాలు కాపాడి ఆసుపత్రికి తరలించినా, చికిత్స పొందుతూ మరణించారని మంత్రి యెర్లికాయ ధ్రువీకరించారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు పూర్తయ్యాయని, తీవ్రమైన ప్రాణ, ఆస్తి నష్టంపై మరే ఇతర సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు.భూకంపంపై తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యప్ ఎర్డోగాన్ స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులను ఆదుకోవడానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు పార్లమెంటు ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు

మొదటిపేజీ తరువాయి..



చట్టంతో సమలేఖనం చేయాలని సూచించింది.సుదీర్ఘ చర్చల తర్వాత, పన్ను విధానాన్ని సరళీకృతం చేయాలని, ఆదాయపు పన్నుకు సంబంధించిన నియమాలను స్పష్టం చేయాలని కమిటీ సూచించింది.కొత్త బిల్లుకు మరింత స్పష్టత, అవగాహన తీసుకురావడానికి సహాయపడే వాటాదారుల సూచనల ఆధారంగా కమిటీ అనేక మెరుగుదలలను సూచించింది.మొత్తం మీద, పార్లమెంటరీ ప్యానెల్ తన 4,584 పేజీల నివేదికలో.. 566 సూచనలు, సిఫార్సులను ఇచ్చింది.ఐటీఆర్ దాఖలు ఆలస్యం అయితే రీఫండ్ ఇవ్వకూడదని పేర్కొన్న ఆదాయపు పన్ను వాపసుకు సంబంధించిన నియమాన్ని తొలగించాలని ఎంపిక కమిటీ సూచించింది.సెక్షన్ 115బీఎఎ కింద ప్రత్యేక పన్ను రేటు పొందే కంపెనీలకు ఇంటర్-కార్పొరేట్ డివిడెండ్లపై తగ్గింపునకు సంబంధించిన సెక్షన్ 80ఎం (కొత్త బిల్లులోని నిబంధన 148)లో కూడా మార్పులను కమిటీ సూచించింది. కొత్త ఆదాయపు పన్ను బిల్లుపై తన నివేదికలో, పన్ను చెల్లింపుదారులు జీరో టీడీఎస్ సర్టిఫికెట్ పొందేందుకు అనుమతించడం గురించి కూడా కమిటీ కీలక సూచనలు చేసింది.కమిటీ నివేదికలో పన్ను రేటులో ఎటువంటి మార్పును సిఫార్సు చేయలేదు. మీడియా కథనాల కొంతమంది పన్ను చెల్లింపుదారులకు %జజ+% పన్ను రేటులో మార్పు సూచనను ప్రస్తావిస్తున్నాయి. దీనిని ఆదాయపు పన్ను శాఖ తిరస్కరించింది.సూక్ష్మ, చిన్న పరిశ్రమల నిర్వచనాన్ని %మీఎస్ఈ% చట్టం ప్రకారం చేయాలని కమిటీ సిఫార్సు చేస్తుంది.ముందస్తు రూలింగ్ ఫీజులు, ప్రావిడెంట్ ఫండ్‌పై టీడీఎస్, తక్కువ-పన్ను సర్టిఫికెట్, జరిమానా అధికారాలపై స్పష్టత తీసుకురావడానికి నివేదిక కొన్ని మార్పులను సూచించింది.

# ఆపరేషన్ సిందూర్ కు దేశీయ సాంకేతికత



మొదటిపేజీ తరువాయి..


తలుకూ.. నవ భారత్ శక్తిరూపాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం వెనుక పెద్దఎత్తున మన సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా శక్తిసామర్థ్యాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంతో పోటీ పడుతోందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. అలాగే నాయకత్వం వహించే స్థితిలో ఉందన్నారు. "మన నగరాలు స్మార్ట్‌గా, వేగంగా, సమర్థవంతంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఆధునిక మౌలిక సదుపాయాలను పూర్తి చేయడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. 21వ శతాబ్దంలో పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు చాలా అవసరం. బెంగళూరు వంటి నగరాలను భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉంచాలి. బెంగళూరుకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. బెంగళూరు ఎల్లప్పుడూ నగర స్థాపకుడు కెంపే గౌడ వారసత్వాన్ని నిలబెట్టుకుంది. ఆయన కలలను నిజం చేస్తోంది. బెంగళూరును న్యూ ఇండియా ఎదుగుదలకు చిహ్నంగా మనం చూస్తున్నాం. దీని ఆత్మ ఆధ్యాత్మిక, సాంకేతిక జ్ఞానాన్ని కలిగి ఉంది" అని మోదీ స్పష్టం చేశారు.బెంగళూరు మెట్రో రైలు ఎల్లో లైన్‌ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. నగరంలోని ఐటీహబ్‌ను అనుసంధానించే అనేక కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యంతో దీన్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రధాని ఆర్వీ రోడ్డు నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మెట్రో స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ప్రయాణ సమయంలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, శోభా కరంద్లాజే, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కెఎస్ఆర్ బెంగళూరు రైల్వే స్టేషన్ నుంచి ఆర్వీ స్టేషన్ వైపు ప్రధాని కాన్వాయ్ వెళ్తుండగా రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో గుమిగూడిన ప్రజలు 'మోదీ, మోదీ' అని నినాదాలు చేశారు. మోదీ కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు. బెంగళూరు మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టును ప్రధాని మోదీ ప్రారంభించారని అధికారులు తెలిపారు. ఆర్వీ రోడ్డు నుంచి బొమ్మసంద్ర వరకు 19 కి.మీలకు పైగా ఉన్న ఈ మార్గంలో దాదాపు 16 స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.7,160 కోట్లని స్పష్టం చేశారు. ఎల్లో లైన్ ప్రారంభంతో బెంగళూరులో ఆపరేషనల్ మెట్రో రైలు నెట్ వర్క్ 96 కి.మీలకు పైగా పెరుగుతుందన్నారు. "కొత్త ప్రాజెక్ట్ వల్ల హొసూర్ రోడ్, సిల్క్ బోర్డ్ జంక్షన్, ఎలక్ట్రానిక్స్ సిటీ జంక్షన్ వంటి అనేక రద్దీగా ఉండే కారిడార్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. ఎల్లో లైన్ కోసం 3 రైలు సెట్లు వచ్చాయి. నాలుగోది ఈ నెలలో వస్తుంది" అని అధికారులు స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం..

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. సెలవు రోజు కావడంతో వాహనదారులు తక్కువ సంఖ్యలో ఉండడంతో కొంత ఇబ్బందులు తొలిగాయి. మధ్యాహ్నం ఏయే ప్రాంతాల్లో వర్షం ఏ స్థాయిలో పడింది. హైదరాబాద్ లోని మల్కాజిగిరి, ఆనంద్ బాగ్, మౌలాలి, సైనిక్‌పురి, నేరేడ్మెట్, కుషాయిగూడ, కాప్రా, దర్గపల్లి, నాగారం, రాంపల్లి, కీసర, బండ్లగూడ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హయత్‌నగర్ డివిజన్‌లోని ఇంజాపూర్ రోడ్డులో ఉన్న లక్ష్మీ ప్రియ కాలనీలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి భారీగా వరద నిలిచింది.

ఇళ్లలోకి వెళ్లాలన్న వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. పుట్టగొడుగుల వలె వరద నీరు కాలనీ రోడ్లపై నుంచి ఇంట్లోకి చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్‌కి ఫిర్యాదు చేయడంతో జీహెచ్ఎంసీ సిబ్బందిని పిలిచి కాలువ తవ్వి కిందికి నీటిని పంపించారు. హైదరాబాద్ శివారు ఉప్పల్ ప్రాంతాల్లో భారీ వర్షం పడుతుండడంతో అక్కడి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షానికి పెద్ద ఎత్తున వరద నిలిచింది. అతి పొడవైన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనుల వలన రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో వర్షంతో రోడ్లపై భారీగా వరద నిలిచింది. వరంగల్ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంగా ఉప్పల్ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉప్పల్‌లో ఒక్కసారిగా వాతావరణం మారి కొద్దిసేపటికే వర్షం కురిసింది. ఉప్పల్, మేడిపల్లి, పోచారం, ఘట్‌కేసర్, నాచారం, మల్లాపూర్,



తార్నాక పరిసర ప్రాంతాలలో భారీ వర్షం పడుతోంది. ఈ వర్షం కారణంగా వాహనదారులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలకు వెళ్ళిన ప్రయాణికులకు కూడా అవస్థలు పడ్డారు. పలు ప్రాంతాల్లో రోడ్లపై భారీగా వరద నిలిచింది. 'వర్షంతో రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమీక్ష నిర్వహించాం. హైదరాబాద్ నగరంలో వర్షం పడినప్పుడు తాత్కాలిక ట్రాఫిక్ సమస్య తప్పా ఎక్కడా ఎలాంటి ఇతర ఇబ్బందులు తలెత్తలేదు. అది ఇప్పటి సమస్య కాదు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలు తీర్చేందుకు పని చేస్తున్నాం' అని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. రాగల రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తూర్పు-ఈశాన్య దిశగా అరుణాచల్ ప్రదేశ్ వరకు ఋతుపవన ద్రోణి కొనసాగుతోంది. ఉత్తర అంతర్గత కర్ణాటక దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టం 5.8 కిమీ మధ్య ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 13న వాయువ్య, దానికి అనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.రాగల రెండు, మూడు రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పైన పేర్కొన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసే అవకాశం ఉంది. తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

# 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రచారం

### ఓటు చోరీ అంశంపై వెబ్ పేజీ ప్రారంభం

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై దేశవ్యాప్త ప్రచారానికి హస్తం పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఒక వెబ్ పేజీని ప్రారంభించింది. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఆ వెబ్ పేజీలో రిజిస్టర్ చేసుకోవాలని దేశ ప్రజలను విజ్ఞప్తి చేసింది. ఆ వెబ్ పేజీలో ప్రజలు ఈసీ నుంచి జవాబుదారీతనం, డిజిటల్ ఓటరు జాబితాల కోసం రాహుల్ చేస్తున్న డిమాండ్ కు మద్దతు తెలియజేయడానికి నమోదు చేసుకోవచ్చు.ఈ పోర్టల్ లింక్ పై క్లిక్ చేసి 'ఓటు చోరీ రుజువు, ఈసీ జవాబుదారీతనం, డిజిటల్ ఓటరు జాబితా డిమాండ్' అని ఉన్నదాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ పోర్టల్ లింక్ లో భారతీయ జనతా పార్టీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల వీడియో ఉంది. అలాగే 2024 లోక్ సభ ఎన్నికలకు సంబంధించి, కర్ణాటకలోని ఒక నియోజకవర్గం డేటాను రాహుల్ విశ్లేషించారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరంగా అభివర్ణించారు. ఓటు భారత ప్రజాస్వామ్యానికి పునాది అని, కానీ ఈసీ సహాయంతో బీజేపీ ఓటుపై దాడి చేస్తుందని రాహుల్ ఆరోపించిన వ్యాఖ్యలు పోర్టల్ లో ఉన్నాయి. "బెంగళూరు సెంట్రల్ లోని ఒకే ఒక అసెంబ్లీ సెగ్మెంట్ లో ఆ లోక్ సభ స్థానాన్ని బీజేపీ గెలవడానికి సహాయపడిన లక్షకు పైగా నకిలీ ఓటర్లను మేము గుర్తించాం. 70-100 సీట్లలో ఇలా జరిగిందని ఊహించుకోండి. ఇది స్వేచ్ఛా ఎన్నికలను నాశనం చేస్తుంది. మహారాష్ట్రతో సహా కాంగ్రెస్, ఇండియా కూటమి ఇలాంటి హెచ్చరికలు గతంలోనే చేసింది. ఇప్పుడు మా దగ్గర రుజువు ఉంది. ఈ ఓటు చోరీ గురించి పోరాడటానికి మాకు శక్తి ఉంది. భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మాతో చేరండి" అని పోర్టల్ లో సందేశం ఉంది. ఓటు చోరీకి వ్యతిరేకంగా తమతో కలిసిరావాలని దేశ ప్రజలను విజ్ఞప్తి చేస్తూ




అందులో మెసేజ్ ఉంది.ఒక వ్యక్తి పోర్టల్ లో నమోదు చేసుకున్న తర్వాత, అతని పేరు మీద ఒక సర్టిఫికెట్ జారీ అవుతుంది. అది అతడు ఓటు చోరీని వ్యతిరేకిస్తున్నట్లు సూచిస్తుంది. 'రాహుల్ గాంధీ ఈసీ నుంచి డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్ ను నేను సమర్థిస్తున్నాను' అని సర్టిఫికెట్ లో ఉంటుంది. అలాగే ప్రజలు ఒక నంబర్ కు కాల్ చేసి, ఎస్ఎంఎస్ లోని లింక్ ను ఫిల్ చేసి ఈ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చు. ఈ సర్టిఫికెట్ లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కోశాధికారి అజయ్ మాకెన్ సంతకాలు ఉంటాయి. ఇప్పటికే చాలా మంది కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు ఈ పోర్టల్ లో నమోదు చేసుకున్నారు. ఈ క్రమంలో సర్టిఫికెట్లను సోషల్ మీడియాలో పంచుకున్నారు.ఓట్ల చోరీపై ఓవైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో ఈసీ మరోసారి డిక్లరేషన్ సమర్పించాలని ఆయనను కోరింది. నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలని పేర్కొంది. లేదా తాను చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణ చెప్పాలని వెల్లడించింది. గతేడాది జరిగిన లోక్ సభ, శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించిన తర్వాత కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాలకు చెందిన ప్రధాన ఎన్నికల కమిషనర్లు ఓటర్ల జాబితాల నుంచి తీసివేసిన లేదా మోసపూరితంగా చేర్చిన పేర్ల వివరాలతో పాటు సంతకం చేసిన ఓ డిక్లరేషన్ ను సమర్పించాలని కాంగ్రెస్ నేతను కోరారు. ఎంపీ రాజ్యాంగాన్ని కాపాడతానని తానిప్పటికే ప్రమాణం చేశాను కాబట్టి ఎలాంటి డిక్లరేషన్ సమర్పించనని రాహుల్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈసీ రాహుల్‌ను డిక్లరేషన్ కోరడం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## యూఎస్ వస్తువులపై 50% వరకు టాక్స్..!

మొదటిపేజీ తరువాయి..

విధించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ చర్య తీసుకుంటే, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానానికి భారతదేశం తీసుకునే మొదటి అధికారిక ప్రతిస్పందన ఇది అవుతుందని భావిస్తున్నారు.ఫిబ్రవరిలో ట్రంప్ ప్రభుత్వం భారత ఉక్కు-అల్యూమినియంపై 25% సుంకం విధించడంతో ఈ వివాదం ప్రారంభమైంది. ఆ తర్వాత దానిని 50%కి పెంచారు. దీని వలన దాదాపు %వి%7.6 బిలియన్ల విలువైన భారత ఎగుమతులు ప్రభావితమయ్యాయి. అమెరికా చర్య 'జాతీయ భద్రత' పేరుతో విధించిన భద్రతా సుంకం అని, ఇది %డబ్ల్యూ% నిబంధనలకు విరుద్ధమని భారతదేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (%డబ్ల్యూ%)లో వాదించింది. ఈ విషయంపై చర్చలు జరపడానికి అమెరికా నిరాకరించింది. ఆ తర్వాత భారతదేశం %డబ్ల్యూ% నిబంధనల ప్రకారం ప్రతీకారం తీర్చుకోవడానికి చట్టపరమైన సన్నాహాలు ప్రారంభించింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ప్రతీకార సుంకం పరిమితమైన అమెరికన్ వస్తువులపై విధించడం జరుగుతుంది. ఈ సుంకం ద్వారా వచ్చే ఆదాయం అమెరికా చర్య వల్ల భారత ఎగుమతిదారులకు కలిగే నష్టానికి సమానంగా ఉండే విధంగా ఈ వస్తువులను ఎంపిక చేస్తారు. ఒకవైపు అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి చెప్పాలంటే, మరోవైపు భారత ఆర్థిక ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏకపక్ష చర్యలు తీసుకుంటోందని, దీనికి భారతదేశం స్పందించే హక్కు ఉందని అధికారులు చెబుతున్నారు. అమెరికా ప్రతి సంవత్సరం భారతదేశానికి %వి%45 బిలియన్లకు పైగా విలువైన వస్తువులను విక్రయిస్తుంది. అయితే ఇటీవల సుంకాలకు ముందు భారతదేశం అమెరికాకు ఎగుమతులు %వి%86 బిలియన్ల వరకు ఉండేవి. సుంకాల యుద్ధం తీవ్రతరం కావడం వాణిజ్య లోటును మార్చవచ్చు, ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను ప్రభావితం చేయవచ్చు. ఫిబ్రవరిలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్యాన్ని %వి%500 బిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వ్యవసాయం, సున్నితమైన రంగాలలో అమెరికా డిమాండ్లను భారతదేశం తిరస్కరించింది. చర్చలను నిలిపివేసింది.

## సృష్టి అక్రమాల కేసులో ఈడీ ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి..

సన్న నడుం బిగించింది. యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పేరుతో మనీ లాండరింగ్ చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నమ్రత నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఈడీ రెడీ అయింది.సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పేరుతో డాక్టర్ నమ్రత..వివిధ రాష్ట్రాల్లో తన అక్రమ దందాను సాగించారు. సరోగసీ ముసుగులో చైల్డ్ ట్రాఫికింగ్‌తో ఆమె కోట్లాది రూపాయలను కూడబెట్టారు. తక్కువ ధరకు పిల్లలను కొనుక్కుని వచ్చి%శీ%.పిల్లలు లేని దంపతులకు సరోగసీ పేరుతో ఎక్కువ రేట్లకు అంటగట్టారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలను కొనుగోలు చేసి, సంతానం లేనివారికి వాళ్లను అమ్మినట్లు గుర్తించారు. 30 మంది అరెస్ట్ తర్వాత, ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 80మంది పిల్లలను చేతులు మార్చే%శీ%పిల్లలు లేని జంటల నుంచి 25 కోట్ల రూపాయలు దర్యాప్తు కాజేసిన నమ్రత గ్యాంగ్..మనీ లాండరింగ్‌కు కూడా పాల్పడిందనే ఆరోపణలు, అనుమానాలు తెర పైకి వచ్చాయి. దీంతో సృష్టి క్లినిక్ ముసుగులో జరిగిన మనీ లాండరింగ్ మేటర్‌పై ఈడీ సీరియస్‌గా దృష్టి సారించింది.తన బ్యాచ్‌మేట్లతో కలిసి పక్కా నెట్‌వర్క్ తయారు చేసిన డాక్టర్ నమ్రత%శీ%ఈ దందాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లారు. %ఎ%%, సరోగసీ పేరుతో పిల్లలు లేని జంటల నుంచి రూ. 30 నుంచి 40 లక్షల దాకా వసూలు చేశారు. ఈ దందాలో %ఆ+%ఆ డాక్టర్లతోపాటు ప్రైవేటు వైద్యులు, ఏజెంట్లతో డీల్స్ కుదుర్చుకున్నారు నమ్రత.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967